Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

ఆదివారం, ఆగస్టు 16, 2026 | సంపుటి - 20 | సంచిక 319 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

### రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా విడుదల

### ఎమ్మెల్యే పాయంతో కలసి విడుదల చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం : ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సరిగ్గా లేక పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు.. సాగర్ ఆయకట్టుకు భరోసాగా మారిందన్నారు. మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.


2



## భారత్‌కు ప్రపంచస్థాయి
# నాయకత్వ లక్షణం



- అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం
- యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి
- దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు
- ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

న్యూఢిల్లీ : 'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు.

తరువాయి 2లో

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోడీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగల మన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

## సంక్షేమమే లక్ష్యంగా
# ప్రభుత్వం పనిచేస్తోంది

- కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదు
- 31 నెలల కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటదన్న నమ్మకం
- కీలక బాధ్యతగా ఉద్యోగ నియామకాలు
- ఇప్పటికే 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్ పరీక్షలను సమర్థంగా నిర్వహించాం
- త్వరలోనే ఇంటర్‌నేషనల్ స్పోర్ట్స్ నిర్వహణ
- ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ రైజింగ్-2047' దిశగా అడుగులు వేస్తున్నాం
- గోల్కొండలో జెండా ఎగరేసిన సిఎం రేవంత్ రెడ్డి




2

ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం అత్యంత కీలక బాధ్యతగా తీసుకుందని, ఇప్పటి వరకు 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. గ్రూప్1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, మెగా డీఎస్సీ నియామకాలను విజయవంతంగా నిర్వహించి నియామక పత్రాలు అందించామని తెలిపారు. యువతకు నైపుణ్యం, ఉద్యోగాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా ఐటీఐలు, పాలిటెక్నిక్ కళాశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని వివరించారు.

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

### అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి

### స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటి సిఎం భట్టి



ఖమ్మం : తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.

తరువాయి 2లో

# దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు



### 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం

### బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానాలి

### సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సంగారెడ్డి : తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు.

తరువాయి 2లో



## చేతిలో జాతీయ జెండా..
# గుండెలో బలమైన ఎజెండా

### దేశంకోసం త్యాగం చేసిన వారి స్ఫూర్తితో ముందుకు సాగాలి

### అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

### జెండా అవిష్కరించి...ప్రసంగించిన సిఎం చంద్రబాబు



అమరావతి : మన చేతిలో జాతీయ జెండా ఉండాలి.. మన గుండెల్లో దేశం కోసం బలమైన అజెండా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజధాని అమరావతిలోని రాయపూడి పరేడ్ మైదానంలో తొలిసారిగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్యమంత్రి హాజరై జాతీయ జెండాను ఎగుర వేశారు.ఏపీ రాజధాని అమరావతిలో తొలిసారిగా స్వాతంత్ర్య వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాయపూడిలోని పరేడ్ గ్రౌండ్‌లో స్వర్ణాంధ్ర-2047 థీమ్‌తో వేడుకలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై..

2లో



## ప్రపంచానికి నాయకత్వం
# వహించే దిశగా భారత్

### కాకినాడలో జెండా ఆవిష్కరించిన డిప్యూటి సిఎం పవన్

కాకినాడ : బలమైన, సమర్థ దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందన్నారు. వికసిత్ భారత్ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తోందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

తరువాయి 2లో

## సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు

నీళ్ల దగ్గర రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. రాజీవ్ లింక్ కెనాల్‌కు గోదావరి జలాలను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విడుదల చేశారు. శనివారం అశ్వాపురం మండలం సీతారామ పంప్ హౌస్ వద్ద మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు ఎవరూ కూడా దిగులు పడొద్దని.. మీ భూముల్లో పైప్‌లైన్ వేసిన మరలా పూడ్చి ఇస్తామని మంత్రి చెప్పారు. యథావిధిగా మళ్లీ వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు. పినపాకకి నీళ్లు ఇవ్వకుండా ఖమ్మంకి తీసుకెళ్లటం బాధగా ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు ఎటువంటి రాజకీయాలు చేసినా నెలాఖరుకు మారేళ్లపాడు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ఃాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం. పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్దిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## చేతిలో జాతీయ జెండా.. గుండెలో బలమైన ఎజెండా

జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు మీదుగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుక జరిగే వేదిక వద్దకు సీఎం కాన్వాయ్‌తో బుల్లెట్ ఎస్కార్ట్ చేరుకుంది. ఈ సందర్భంగా సీఎంకు డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. పోలీసు దళాల గౌరవ వందనాన్ని ముఖ్యమంత్రి స్వీకరించారు. ఏపీఎస్పీ సహా వివిధ పోలీసు దళాల సన్నద్ధతను చంద్రబాబు సమీక్షించారు. అనంతరం పోలీసు బలగాలు, ఎన్సీసీ క్యాడెట్లు, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళం.. మార్చ్ పాస్ట్ నిర్వహించాయి. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు సీఎంకు స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తెలుగు నేల కూడా స్వాతంత్య్ర సమరంలో తనదైన ముద్ర వేసిందన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ ఏపీ ప్రజలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితమే మన స్వాతంత్య్రమని అన్నారు. వారి త్యాగాలకు నిజమైన నివాళి అంటే దేశ భవిష్యత్తును మరింత గొప్పగా నిర్మించడమేనన్నారు. దేశం మనకు హక్కులు, గుర్తింపు, గౌరవం తీసుకొచ్చింది. నా దేశం, నా బాధ్యత అని ముందుకుసాగాలి. దేశం నాకు ఏం చేసిందని కాదు... దేశానికి నేను ఏం చేయగలనని అందరూ ఆలోచించాలని కోరారు. 2047 నాటికి వికసిత్ భారత్... స్వర్ణాంధ్ర సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 100 ఏళ్ల స్వాతంత్య్ర వేడుకల నాటికి దేశం, రాష్ట్రం స్వాతంత్య్రం నుంచి సమృద్ధి వైపు... వికాసం నుంచి వైభవం వైపు ముందుకుసాగాలన్నారు. ఈ సంకల్పాన్ని నెరవేర్చుకునేందుకు ఐక్యంగా కలిసి అడుగులు వేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఒలంపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండాల్సిందే

### ఎర్రకోటపై నుంచి క్రీడాకారులకు ప్రధాని మోడీ పిలుపు

న్యూఢిల్లీ,ఆగస్ట్15 : స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ భారత క్రీడా రంగానికి ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని నిర్దేశించారు. 2036లో జరిగే ఒలింపిక్స్‌లో ప్రతి క్రీడలో భారత భాగస్వామ్యం ఉండేలా చూసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ప్రతిభ ఉన్న వారిని గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ, సౌకర్యాలు అందించేందుకు జాతీయస్థాయిలో టాలెంట్ ఐడెంటిఫికేషన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. క్రీడా ప్రపంచంలో భారత్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది. ప్రపంచవేదికలపై మన జాతీయ గీతాన్ని తరచూ వింటుంటాం. మన మువ్వన్నెల జెండా ఎగరవేయడం చూస్తున్నాం. టాప్స్(ఃజీసణ।బి క్షపూతిఇ ఖనీటతిబీప ఃాఞఇఠ।ప।) గొప్ప విజయాన్ని సాధించింది. ఖేలో ఇండియా గేమ్స్, యూనివర్సిటీ గేమ్స్, బీచ్ గేమ్స్, వింటర్ గేమ్స్, స్పోర్ట్స్ మెడిసిన్, స్పోర్ట్స్ న్యూట్రిషన్ ఇలా ఏ రంగంలోనైనా భారతదేశం వేగంగా దూసుకుపోతోంది. 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు మనం కూడా పోటీపడుతున్నాం. 2030లో కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్నాం. ఒలింపిక్స్‌లో దాదాపు 40 క్రీడాంశాలు, సుమారు 350 ఈవెంట్లు ఉంటాయి. అయితే చాలా క్రీడల్లో కనీస అర్హత సాధించలేక పోతున్నందున.. మూడింట రెండొంతుల గేమ్స్‌లో మనం పోటీ కూడా పడలేకపోతున్నాం. 2036లో మనం కనీసం మూడు వంతుల ఈవెంట్లలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. టాలెంట్ హంట్‌తో దేశంలోని ప్రతిచోట నుంచి 5 నుంచి 15 ఏళ్ల వయసు గల ప్రతిభావంతులను గుర్తిస్తాం. వారు ప్రత్యేక శిక్షణ పొందుతారు' అని మోదీ వెల్లడించారు.

# భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం

జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైళ్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు. అయితే స్వాతంత్య్ర వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

## సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది

హైదరాబాద్ : గచ్చిబౌలి స్పోర్ట్స్ అకాడమీ, యంగ్ ఇండియా డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్లింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే తెలంగాణ వేదికగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ 2026 నిర్వహించ బోతున్నామని చెప్పారు. గోల్కొండకోటలో త్రివర్ణ పతాకం ఎగురవేసిన సిఎం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వైద్యరంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, నిమ్స్‌లో 2,000 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణంతో పాటు వరంగల్, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తున్నామని తెలిపారు. కొత్తగా 8 మెడికల్ కళాశాలలు, 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే తొలి కిడ్నీ ట్రాన్స్‌ఎ÷-లాంటేషన్ సెంటర్ నిర్వహణ ఇందుకు నిదర్శనమని, ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5.18 లక్షల మందికి రూ.2,526 కోట్ల సాయం అందించామని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులకు సరికొత్త సాంకేతికత, వనరులను అందిస్తున్నామని సీఎం చెప్పారు. సైబర్ నేరాలు, ఆహార కల్తీని ఎదుర్కొనేందుకు డ్రగ్స్ కంట్రోల్, సైబర్, ఆహార కల్తీ నియంత్రణ లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడకలకు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. విద్య, వైద్యం.. ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశాలని తెలిపారు. సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు. కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలంగాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కులగణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ఃఉఖాఅని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే ఉస్మానియా కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణంలో ఉంది. 8 కొత్త మెడికల్ కాలేజీలకు భవనాలు నిర్మిస్తున్నాం. విద్యా సూచీలో 21వ స్థానంలో ఉన్న తెలంగాణ 14కు చేరుకుంది. నియోజకవర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టాం. వందకు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ నిర్మించే లక్ష్యంతో ఉన్నాం. ప్రభుత్వ స్కూళ్లలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పెడుతున్నాం. అక్రమాలు జరగకుండా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహించాం. త్వరలో జరిగే ఖేల్ ఇండియా పోటీలకు హైదరాబాద్ అతిథ్యం ఇస్తుంది. టీఎస్ ఐపాస్ ద్వారా రూ.1.95లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మరో 78వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రఖ్యాత సంస్థలు హైదరాబాద్ జీసీసీలు ఏర్పాటు చేస్తున్నాయి. నగరంలో ఇప్పటికే 355కు పైగా జీసీసీలు పనిచేస్తున్నాయి. అమెజాన్ సంస్థ రాష్ట్రంలో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉక్కు సంకల్పంతో ఉన్నాం. మహిళలను ఆర్టీసీ అ÷-దదె బస్సులకు యజమానులుగా చేశాం. 15 లక్షలకు పైగా కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేశాం. రెండో విడత కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఇవాళే ప్రారంభించుకుంటున్నాం. వృద్ధ తల్లిదండ్రుల కోసం చట్టం చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని సీఎం వివరించారు.

# రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక

### పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
### పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్
### సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సిఎం రేవంత్

సంగారెడ్డి,ఆగస్ట్15 : స్మార్ట్ రేషన్ కార్డు అనేది కేవలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్య్ర దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే నాణెళినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయన్నారు. ల్గ÷తులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?. పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం అని సవాల్ చేశారు. అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని కేంద్రం చెబుతోంది. కేంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇస్తాం అని సిఎం అన్నారు. పదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఘోరా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబడులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటామని రేవంత్ అన్నారు.. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు

బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం అని ఉత్తమ్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

## ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్

కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్య్రం కోసం పోరాడితే.. ఒక తరం స్వాతంత్ర్యాన్ని కాపాడిందన్నారు. బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని అన్నారు. వికసిత్ భారత్ సంకల్పంలో ఆంధ్రప్రదేశ్ తనదైన పాత్ర పోషిస్తుందని అన్నారు. కేంద్ర సమన్వయంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా మోడీ వస్త్రధారణ

న్యూఢిల్లీ,ఆగస్ట్15 : 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎరుపు రంగుతో కూడిన సాంప్రదాయ రాజస్థానీ 'బాంధనీ' తలపాగాను ధరించి ఆకట్టుకున్నారు. ఈ తలపాగాకు జతగా తెల్లటి కుర్తా, చాక్లెట్ గోధుమరంగు వెస్ట్‌కోట్ జాకెట్ ధరించారు. దేశభక్తిని చాటేలా జేబులో జాతీయ జెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చతో కూడిన 'పాకెట్ స్క్వేర్'ను ప్రత్యేకంగా అలంకరించుకున్నారు. రాజస్థాన్, గుజరాత్‌లో బాంధనీ వస్త్ర కళకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిన్న చిన్న వస్త్రాలను దారంతో కట్టి (టై-అండ్-డై) రంగులు అద్దే విధానంలో ఈ డిజైన్లు రూపొందుతాయి. ఆ దారాలు తొలగించిన తర్వాత వస్త్రంపై చుక్కలు, ఆకృతులు కనిపిస్తాయి. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మోదీ ధరించే తలపాగాలు ఏటా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 2025లో ఆయన కాషాయ తలపాగా, తెల్లటి కుర్తాతో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే.

### నేడు తెరుచుకోనున్న శబరిమల ఆలయం

తిరువనంతపురం : కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ), కేఎస్ఆర్టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# అల్వాల్ సీఐ ప్రశాంత్‌కు ప్రతిభ పురస్కారం

## విధుల్లో అంకితభావం, సమర్థవంతమైన సేవలకు గుర్తింపు



అల్వాల్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్) : 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్వాల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న సీఐ ప్రశాంత్‌కు మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కమాండెంట్ ప్రశంసా పత్రంతో ప్రతిభ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి సమక్షంలో ఉప్పల్ డీసీపీ సురేష్‌కుమార్ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ నేరాల నియంత్రణ, కీలక కేసుల ఛేదన, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు. అల్వాల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా సీఐ ప్రశాంత్ ఏడాది కాలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ కాలంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు వివిధ కేసుల్లో వేగంగా దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందిస్తూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు భద్రతపై నమ్మకం కలిగించే విధంగా పోలీసింగ్ కొనసాగించారు. విధుల్లో అంకితభావం, నిబద్ధత, వేగవంతమైన చర్యలు, కేసుల దర్యాప్తులో నైపుణ్యాన్ని గుర్తించిన ఉన్నతాధికారులు సీఐ ప్రశాంత్ సేవలను అభినందించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ విధులను

## దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి

**శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ అధ్యక్షులు జె సుధాకర్**



మేడ్చల్, ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్) : స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి క్రమశిక్షణతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కాలనీ కమిటీ, సభ్యుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు జె సుధాకర్ పాల్గొని జాతీయజండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాలనీ సెక్రటరీ అఖిల్, పరమేష్, కనకయ్య, మునీర్, ప్రవీణ్, దామోదర్, మల్లేష్, తిరుమలరావు, శ్రీనివాస్, లోహిత్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి గ్రామపంచాయతీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నల్గొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । ఆగస్టు 15 : నాగార్జునసాగర్ నియోజకవర్గం: తిరుమలగిరి సాగర్ మండలంలోని తిరుమలగిరి గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ వేడుకలకు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని చాటుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ప్రజా సేవకులు పగడాల సైదులు , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇరిగి శ్రీను, ఉప సర్పంచ్ తిరుపతమ్మ, 10వ వార్డు సభ్యులు సత్యసాల వెంకటయ్య, మహిళా అధ్యక్షురాలు వరదపాక కలమ్మ, అనుముల మహేందర్, మంగమ్మ, అనుముల మహేందర్, దండం శీను తదితరులు పాల్గొన్నారు.

## హఫీజ్‌పేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ**

క్రైమ్ న్యూస్, రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి : హఫీజ్‌పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అరెకపూడి గాంధీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెన్సిల్ కిట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. విద్యార్థులతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో పాల్గొని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హఫీజ్‌పేట డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొని 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

## 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలి

**మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి । ది క్రైమ్ న్యూస్ । ఆగస్టు 15 : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేయూత పింఛన్ల మంజూరుకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దరఖాస్తులు స్వీకరించే అంశంపై హాలియా మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ పేషెంట్లు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు తదితర అర్హత కలిగిన వారు చేయూత పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారు సైతం ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన కొత్త దరఖాస్తు ఫారాన్ని పూరించి, అవసరమైన తాజా ధ్రువపత్రాలను జత చేసి ఈ నెల 31వ తేదీ (31.08.2026)లోగా సమర్పించాలని కమిషనర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కోసం హాలియా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ నిజమైన అర్హులైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డు అధికారులను ఆదేశించారు. గీత కార్మికులు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ జారీ చేసిన గుర్తింపు కార్డును, చేనేత కార్మికులు హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్స్ శాఖ జారీ చేసిన గుర్తింపు కార్డును దరఖాస్తుతో పాటు జత చేయాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట తహసిల్దార్‌కు ప్రశంసా పత్రం..



జమ్మికుంట, ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్) : 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జమ్మికుంట తహసీల్దార్ జి. సుధాకర్ కు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రెవెన్యూ శాఖలో విశిష్ట సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడం, భూ సమస్యల పరిష్కారంలో చూపిన చొరవకు గాను ఆయనకు ఈ అవార్డు లు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జి. సుధాకర్ మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనకు సహకరించిన సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మేడ్చల్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్) : చర్లపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాఠశాల నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు



సాధించిన సమీర్, కార్తీక్, ఫహనాజ్‌లను అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించి, వారి భవిష్యత్ విద్యాభ్యాసానికి శుభాకాంక్షలు తెలిపారు. కుషాయిగూడకు చెందిన ప్రవాస భారతీయుడు పోల రాజేష్ గత 15 సంవత్సరాలుగా జెడ్పీహెచ్ఎస్ చర్లపల్లి విద్యార్థులను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం అందిస్తున్న ఆయన, ఈ ఏడాది కూడా ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొత్తం రూ.20 వేల నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత పట్టుదల, పోటీ తత్వాన్ని పెంపొందిస్తుందని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవ తదితర రంగాల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వనం విజయకుమార్, పోల గోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో దేశభక్తి నినాదాలతో సందడి నెలకొంది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## జమ్మికుంట ప్రెస్ క్లబ్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్) : జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యు జె ఎఫ్) ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సౌడమల్ల యోహాన్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలు అమూల్యమైనవని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. సమాజ హితం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు, జర్నలిస్టు మిత్రులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యోహాన్, ఎం డి ఖాజా ఖాన్, దొడ్డె రాజేంద్రప్రసాద్, భానుచందర్, శ్రీరామ్, రామంచ రాజు, రచ్చ రవి, సుధాకర్, వంశీ, ఎల్ల స్వామి,ప్రెస్ క్లబ్ సభ్యులు, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేత వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

**గజమాలతో దేశిని కోటి ఘన సత్కారం**



జమ్మికుంట ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్) : హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లె ఏరియాలో హనుమాన్ చౌరస్తా వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. కుతాడి తిరుపతి, బొంగోని వీరన్న పంజాల అజయ్ మర్రి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రణవ్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ దేశిని స్వప్న కోటి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రణవ్ బాబు జన్మదిన గీతాన్ని ప్రణవ్ బాబు స్వయంగా ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రణవ్ బాబును భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. పూలమాలలు, శుభాకాంక్షలతో హనుమాన్ చౌరస్తా వద్ద సందడి వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రణవ్ బాబు బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందారని అన్నారు. పేదల సమస్యలను తెలుసుకుని వారి పక్షాన నిలబడే నాయకత్వం ప్రణవ్ బాబుదని పేర్కొన్నారు. యువత, పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతున్నారని తెలిపారు. దేశిని కోటి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా దేశిని కోటి మాట్లాడుతూ.. "ప్రణవ్ బాబు పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల గుండెచప్పుడు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారికి అండగా నిలుస్తున్న నాయకుడు ప్రణవ్ బాబు. ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రణవ్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చందారాజు శ్రీపతి నరేష్ యాట్ల సునీత అశోక్ ఒగ్గు రమేష్ మాచర్ల రాజు పొనగంటి విష్ణు ఎగిత సుజాత అశోక్ పాతకాల మౌనిక అనిల్ బత్తుల లక్ష్మణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న దేవస్థాన చైర్మన్ ముద్దమల్ల రవి మాజీ కౌన్సిలర్లు శ్రీహరి రవీందర్ సదానందం బిక్షపతి మహిళా కాంగ్రెస్ నాయకులు తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొడిగె శ్రీకాంత్ తోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## హాయ్ విజన్ శ్రీనిలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మేడ్చల్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్) : హాయ్ విజన్ శ్రీని అపార్ట్మెంట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ వాసుల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షుడు బి.సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు విజయభాస్కర్, కార్యదర్శి గోలి కళ్యాణ్, సంయుక్త కార్యదర్శి హనుమ, కోశాధికారి చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డితోపాటు మహిళలు, చిన్నారులు, నివాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంపాదకీయం

## హుందాతనం కోల్పోతున్న రాహుల్ !

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజసానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

## బిసి, ఎస్‌సి, ఎస్‌టిల రాజ్యాధికారమే నిజమైన స్వాతంత్ర్యం



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1950లో రాజ్యాంగం అనే నైతిక గ్రంథంతో పార్లమెంట్ అనే ప్రజాస్వామ్య దేవాలయంలో దేవుణ్ణి కూర్చోబెట్టాలనుకుంటే దయ్యం కూర్చున్నదని బాధపడ్డారు. నేటి పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తుంది. 80ఏళ్ల స్వతంత్ర భారతంలో 80 కోట్లకు పైగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి ప్రజలు రేషన్ బియ్యం పై ఆధారపడుతుండగా, కోట్లాది మంది బాలలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. మరోవైపు, ఒక శాతం అగ్రవర్ణాల చేతిలో 42% సంపద కేంద్రీకృతమైందనే వాస్తవం తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఇప్పుడు స్వాతంత్ర్యం వచ్చిందనే మాటకన్నా, స్వాతంత్ర్య ఫలాలు అందరికీ సమానంగా దక్కాయా? అన్న ప్రశ్నే కీలకం. భారతదేశంలో 90 శాతం బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు ఉన్నప్పటికీ భూమి, సంపద, అధికారంలో వారి ప్రాతినిధ్యం జనాభా నిష్పత్తికి అనుగుణంగా లేదు. ఈ విషయాన్ని అనేక అధ్యయనాలు ధ్రువీకరిస్తున్నాయి. తెలంగాణ కుల గణన లెక్కలే ఇందుకు ఉదాహరణ. ఈ క్రమంలో బ్రిటిష్ పాలన ముగిసినా, మన దేశంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో అగ్రవర్ణ ఆధిపత్యం కొనసాగుతూనే ఉందనేది నిర్వివాదాంశం. అంతేకాకుండా, మన చరిత్ర, సంస్కృతి, పోరాటాల కథనం కూడా వారి చుట్టూనే కేంద్రీకృతమై ఉంది. అంటే మన స్వాతంత్ర్యం ఇంకా ప్రత్యక్షంగా, పరోక్షంగా అగ్రవర్ణ ఆధిపత్యంలోనే బందీ అయిందనేది సుస్పష్టం. స్వాతంత్ర్య పోరాటంలో బహుజనులకు స్థానమేది? ఈ పోరాటంలో అణగారిన ప్రజల పాత్ర లేదా? అనేది ప్రశ్న. బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల మద్దతు, పోరాటం లేకుండా భారత స్వాతంత్ర్య చరిత్ర సంపూర్ణం కాదు. నాటి స్వాతంత్ర్య పోరాటంనుంచి నేటి సామాజిక న్యాయ పోరాటాల వరకు వారి పాత్ర కీలకమైంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా వారి పాత్ర మరువలేనిది. అయినా చరిత్రలో బహుజనుల త్యాగాలకు స్థానం లేదు. గాంధీ, నెహ్రూ పోరాటాలకు దక్కినంత గుర్తింపు ఝల్కారి బాయి, ఉద్దంసింగ్ చమార్, ఫూలే, అంబేద్కర్‌లకు దక్కకపోవడమే ఇందుకు నిదర్శనం. ఈ భూమి పుత్రులైన బిసి, ఎస్‌సి, ఎస్‌టిల త్యాగాలకు చరిత్రలో తగిన స్థానం లేకపోతే, తదుపరి తరాలు తమ మూలాలు, వారసత్వం, పోరాట చరిత్రను కోల్పోయే ప్రమాదం ఉంది. అందుకే బహుజన కులాలు అణచివేతకు గురవుతుండగా, ఆధిపత్య కులాలు తమ వారసత్వ చరిత్రతో స్ఫూర్తి పొంది అధికారాన్ని చేజిక్కించుకున్నారు. ఇప్పుడు బహుజనుల వీరగాథలు చరిత్ర అంచుల్లో కాదు, భారత స్వాతంత్ర్య చరిత్రలో ప్రధాన అధ్యాయాలుగా నిలవాలి. తమ వారసత్వాన్ని తెలుసుకొని, ఆధిపత్యాన్ని ప్రశ్నించి, తమ వాటా కోసం పోరాడి విముక్తి పొందడమే నేటి బహుజనుల నిజమైన స్వాతంత్ర్యం! 'ఎఫ్‌సిఆర్ఎ'పై తీవ్ర అభ్యంతరాలు భారత స్వాతంత్ర్యంను ప్రతి ఒక్కరం సమానంగా ముద్దాడుతున్నపుడు.. అంటే మన స్వాతంత్ర్య పోరాటం మరో రూపంలో నేటికి సాగుతూనే ఉందని అర్థం. ఇదీ అసమానతలపై పోరాటం, ఆధిపత్యంపై పోరాటం, వివక్షపై పోరాటం, సామాజిక న్యాయం కోసం పోరాటం. నేటి ఆధునిక యుగంలో 'ఎవరి కులమేంతో వారికి అంత వాటా' అనే నినాదంతో ఉద్యమిస్తున్నారు. తెలంగాణ గడ్డపై డాక్టర్ విశారదన్ మహారాజ్ నాయకత్వంలో కొనసాగుతున్న బిసి, ఎస్‌సి, ఎస్‌సి జెఎసి పోరాటం యావత్ బహుజనుల విముక్తి ఉద్యమానికి ప్రతీక. గతేడాది డాక్టర్ విశారదన్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు, జస్టిస్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సాగిన బిసి రిజర్వేషన్ల ఉద్యమం, నేటి జెన్ జీ పోరాటం కూడా సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం సాగిన స్వాతంత్ర్య పోరాటమే. ఈ ఉద్యమాలు ఏ ఒక్క కులానికీ వ్యతిరేకమైనవి కావు. ఇవీ ఆధిపత్యానికి వ్యతిరేకమైన ప్రజాస్వామ్య పోరాటాలు. ఇవీ ఎవరి హక్కులను లాక్కోవాలనే డిమాండ్ కాదు, చారిత్రకంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు, సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే రాజ్యాంగ పోరాటం. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలకుడి నుంచి విముక్తి కాదు, దేశంలోని అందరికీ సమాన అవకాశాలు దక్కాలి. ప్రతి పౌరుడు భయం, వివక్ష, పేదరికం, నిరుద్యోగం నుంచి విముక్తి కావాలి. మంచి జీవన ప్రమాణాలు కలిగి ఉండాలి.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

### కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక

భద్రాచలం : గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇరశసశ-రశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతం లో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు.

## రజనీకాంత్ స్టైలే వేరు

### అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి, : అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని -టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానాయకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు.ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## యువతకు వల వేసిన బీహార్ సిఎం

### కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన

### మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ

పాట్నా, : బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యయంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటికందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

## సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ

### భారీగా తరలి వచ్చిన భక్తులు


నంద్యాల : శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు. శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు.

## కృష్ణతత్వం.. విశ్వవ్యాప్తం!

కృష్ణతత్వం.. విశ్వవ్యాప్తమైంది. ప్రపంచానికి 'గీత'ను కానుకగా అందించిన ఆ దేవదేవుణ్ని.. భూ మండలమంతా భక్తితో కొలుస్తున్నది. ఆ కన్నయ్య జన్మదిన వేడుకలను.. కన్నులపండువగా నిర్వహిస్తున్నది. ప్రాంతాలు-భాషలకు అతీతంగా.. 'కృష్ణం వందే జగద్గురుం' అని కీర్తిస్తున్నది. ఈ జన్మాష్టమి సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా శ్రీకృష్ణుడు కొలువైన ఆలయాలు, అక్కడ జరిగే వేడుకల గురించి తెలుసుకుందాం. విశ్వవ్యాప్తమైన కృష్ణతత్వాన్ని గుండెల నిండా నింపుకొందాం!

ఇస్కాన్ మందిర్ (బృందావనం, భారత్)

ఉత్తర్‌ప్రదేశ్ బృందావనంలోని ఇస్కాన్ మందిరంలో.. కన్నయ్య జన్మాష్టమి వేడుకలు వైభవంగా సాగుతాయి. 'కృష్ణ-బలరామ్ మందిర్' అని కూడా పిలిచే ఈ ఆలయం.. పూర్తిగా పాలరాతితో నిర్మితమైంది. ఇక్కడ కృష్ణుడు, బలరాముడు, రాధా-శ్యామ్‌సుందర్ కొలువై.. భక్తులకు దర్శనమిస్తారు. ఈ గుడిలో నిర్వహించే జన్మాష్టమి సంబురాలు.. దేశంలోనే ప్రత్యేకంగా నిలుస్తాయి. కీర్తనలు, కృష్ణ లీల ప్రదర్శనలు, అభిషేక వేడుకలతో సందడిగా సాగుతాయి. వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులతో.. ఈ ప్రాంతమంతా భక్తిభావంతో నిండిపోతుంది.



ఆధ్యాత్మికం

# సుల్తానాబాద్ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

● ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి ● అమరవీరుల త్యాగాల ఫలాలు ప్రతి గడపకు చేరాలి: మనోహర్ రెడ్డి ● పూసల రోడ్డు శివాజీ చౌరస్తాలో మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**సుల్తానాబాద్, ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన మున్సిపాలిటీలోని పూసల రోడ్డు ఛత్రపతి చౌరస్తా వద్ద 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతమాత చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టి, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దేశ జాతీయ జెండాను ఆవిష్కరించి, నాయకులకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పరాయి వలస పాలనను పారదోలి 1947 ఆగస్టు 15న భారతదేశం స్వయంపాలనను సాధించుకుందని, నిస్వార్థ పోరాట స్ఫూర్తి, దార్శనిక నాయకత్వం, త్యాగంతో కూడిన ప్రజల భాగస్వామ్యమే దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించాయని కొనియాడారు. 79 వసంతాలు పూర్తి చేసుకుని 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ శుభ సందర్భంలో ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సామాజిక న్యాయం, ఆర్థిక ప్రగతిని ప్రతి ఒక్కరూ పునశ్చరణ చేసుకోవాలని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం మరింత ముందుకు సాగేందుకు ఇంకా చేరుకోవాల్సిన లక్ష్యాలను గుర్తించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. భవిష్యత్తులో దేశ పాలనలో భాగస్వామ్యం కానున్న నేటితరం మరింత జ్ఞానం, సహనం, దార్శనికతతో ముందడుగు వేసినప్పుడే స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ఫలాలు ప్రతి గడపకు చేరుతాయని స్పష్టం చేశారు. ఈ రోజు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ సార్వభౌమాధికారం, ... ప్రజాస్వామ్యం , ఐక్యతను పటిష్టం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి



కామని రాజేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి వేగోలం శ్రీనివాస్ గౌడ్, జిల్లా మన్ కీ బాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్, బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత , ఎగోలపు కుమార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎగోలపు సదయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు గజబింకర్ పవన్, పల్లె తిరుపతి, బూసరపు సంపత్, బుర్ర సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, నూనె మహేష్ పటేల్, ఇనుగుల శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాటూరి లత, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి, నాయకులు ఆగండ్ల శంకర్, ఆగండ్ల గట్టయ్య, కైరోతు నాగరాజు, ఇగురం రామస్వామి, వల్స సాయికిరణ్, పోచంపల్లి ఈశ్వర్, అమ్మిశెట్టి తిరుపతి, కావేటి లచ్చయ్య, దేశెట్టి సాయికుమార్ అధిక సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు15(ది క్రైమ్ న్యూస్):** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం ప్రపంచంలోని ఎన్నో దేశాలకు ఆదర్శనీయమని మార్గదర్శకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా నిర్వహించినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి భరతమాత, గాంధీజీ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.భారతదేశం లో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నదని ప్రత్యేకంగా వ్యవసాయ రంగంలో, మౌళిక సదుపాయాలలో ముందంజలో నిలుస్తున్నదని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషి చేయాలని వాటిని సాధించి సమాజంలో అత్యుత్తమ ఖ్యాతిని సొంతం చేసుకోవాలని వారు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారత దేశ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుందని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నదని చెప్పారు.అల్ఫోర్స్ విద్యా సంస్థలు సైతం ప్రతి సంవత్సరం రెట్టింపు ఫలితాలు సాధిస్తున్నదని ప్రముఖ విద్యాసంస్థల్లో విద్యార్థులు సీట్లను సాధిస్తూ అల్ఫోర్స్ ఖ్యాతిని రెట్టింపు చేస్తున్నారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి



పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రధానంగా భిన్నత్వంలో ఏకత్వం, పిరమిడ్స్, జాతీయ నాయకుల వేషధారణలు, తదితర నృత్య ప్రదర్శనలు ఆలోచింపజేసింది అదేవిధంగా వేడుకలను పురస్కరించుకొని నిర్వహించినటువంటి పలు ప్రతిభా:పాటవ



పోటీలలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్





**కరీంనగర్ టౌన్, ఆగస్టు15(ది క్రైమ్ న్యూస్):** 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నగరంలోని 61 వ డివిజన్ కాశ్మీర్ గడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ 61 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెహమ్మద్ కలిమోద్దీన్ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమం నికి ముఖ్య అతిథి గా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ విచ్చేసి జెండా ఎగురావేసి వందనం సమర్పించి జాతీయ గీతం ఆలపించారు అనంతరం మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి మనకు 80 సంవత్సరాలు అవుతుంది స్వతంత్ర పోరాటంలో తెల్ల దొరలను తర్మికొట్టి మనం ఈ రోజు స్వతంత్రం తెచ్చుకున్నం ఈ పోరాటం మహాత్మా గాంధీతో భగత్ సింగ్ శుభాష్ చెంద్రబోస్ సర్దార్ వల్లభాయ్ పటేల్‌తో పాటు మౌలానా అబూల్ కలాం అజాద్ తిప్పుసుల్తాన్ ఔరంగా జెబ్ ఫఖ్రొద్దీన్ అహ్మద్ అశఫాఖుల్లా ఖాన్ ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ మహిళలో బేగం హజ్రాత్ మహల్ బేగం జయిన్ అబది ఇలా చేపుకోపోతే చాలా మంది ముస్లిం లు ముస్లిం మత పెద్దలు ఉల్మలు తమ ప్రాణాలను త్యాగం చేసారు వీరిలో చాలా మందిని తెల్ల దొరలు ఉరి తీశారు ఉరి తీసే ముందు ఒక ముస్లింని అడిగారు మీరు మాకు సహకరించండి మీకు ఏమి కావాలో అన్ని ఇస్తాం అని అన్నప్పుడు ఉరి కంప్పం మీద ఉన్న అతను ఏమన్నాడో తెల్సా మీరు ఇండియాను వదలి వెళ్ళండిరా కుక్కల్లారా అన్న వెంటనే అతనిని వెంట్టనే ఉరి తియ్యడం జరిగింది వీరు అసలైన అమర వీరులు అంట్టే తెల్ల వాళ్ళ కు గులాములు ఉండ్డే వారు వారు ఇచ్చే యాంగిలి మెతుకులు తినేవారువాళ్ళ చెప్పులు మోసే వారు వీరులు అని చివరి పేరులో పెట్టుకొని దేశాన్ని నాశనం చేస్తున్నారు ఢిల్లీ లోని ఇండియా గేట్ వద్ద స్వతంత్ర పోరాటంలో పోరాడిన వీరుల పేర్లలో శిలఫల్కంలో ఉన్న మొత్తం 1800 పేర్లలో కేవలం 1600 పేర్లు ముస్లిం లవే ఉన్నాయి కాని ఈ కేంద్ర బీజేపీ ప్రభుత్వం వచ్చాక ముస్లిం ల పేర్లు ఎక్కడ చెప్పరు ఈ దేశం కోసం పోరాడింది సావర్కర్ గోల్వర్కర్ మహాత్మా గాంధీ ని చంప్పిన నాథురాం గాడ్సే వల్ల వచ్చింది అని పిచ్చి అబద్దాలు చెప్పుకుంటూ కులామతాల మధ్య చిచ్చుతో దేశాన్ని సర్వ నాశనం చేస్తున్నారు ప్రజలు వీరి మాటలను నమ్మే రోజులు పోయాయి అని తెలంగాణ ప్రజలకు స్వతంత్ర దిన శుభాకాంక్షలు అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ పెద్దలు నేహాల్ అహ్మద్ఎం,డీ చాంద్ సాజిద్ భాయ్, సయ్యద్ కరీం ఫెరోజ్, రాజ్ కుమార్, అబ్దుల్ బారి, ఎండీ భాశీర్ షబానా మహమ్మద్ హనీఫ్ జమీలొద్దీన్ ఎండీ అజీం ముజాహిద్ అజీమ్ అబ్దుల్ రహేమాన్ ఆఫ్జల్ నవీజ్ బదర్ భాయ్ హఫెజ్ భాయ్ జాకిర్ భాయ్ జలీల్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఎందరో



స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవడంతో పాటు, దేశ అభివృద్ధి కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులు చూపిన దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధితో పాటు రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పోరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపల్ ఆవరణలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రధాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పట్టణ ప్రజలకు, మున్సిపల్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో



మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ , స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు సుల్తానాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హాలియా మున్సిపాలిటీలో ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు

## 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గుర్తింపు





**నల్గొండ జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 15 హాలియా:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా పురపాలక సంఘంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పి. రవికుమార్, పర్యావరణ ఇంజనీర్ మరియు లిలిఎం.డి. ఖలీల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జ్)లిలిలను హాలియా మున్సిపాలిటీలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి ప్రశంస పత్రాలు అందజేశారు. నల్గొండ జిల్లా గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, గౌరవ ఎంపీ రఘువీర్ రెడ్డి, గౌరవ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, స్వచ్ఛత కార్యక్రమాల అమలు తదితర అంశాల్లో వారు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం అందించినట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాలు అందుకున్న పి. రవికుమార్, ఎం.డి. ఖలీల్‌లను మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. ఉద్యోగుల సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారిలో మరింత అంకితభావం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రేరణ లభిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# హాలియా మున్సిపాలిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నల్గొండ జిల్లా ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) ఆగస్టు 15 హాలియా:** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గేయంతో పాటు తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా "జైహింద్.. జై భారత్..




వందేమాతరం" అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్, 2వ వార్డు కౌన్సిలర్ నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, 3వ వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకటరెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను, 5వ వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కర్ణసాగర్, 6వ వార్డు కౌన్సిలర్ బొంగరాల యేసురాజు, 8వ వార్డు కౌన్సిలర్ గౌహర్ జబీన్ మజార్ మోహినిద్దీన్, 9వ వార్డు కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు, 10వ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ ఆంజనేయులు, 11వ వార్డు కౌన్సిలర్ దీపావత్ ప్రసాద్, 12వ వార్డు కౌన్సిలర్ ఎడవల్లి మేరి రంజిత్ పాల్గొన్నారు. అలాగే కో-ఆప్షన్ సభ్యులు కొమ్మనబోయిన జయమ్మ, చెన్ను రాజేశ్వరి, వర్కాల శేఖర్ రెడ్డి, ఎండి రషీద్, మాజీ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, పుర ప్రముఖులు, ప్రజలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో హాలియా మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది.

# వెలిచాల ప్రజా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ టౌన్, ఆగస్టు15(ది క్రైమ్ న్యూస్):** కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆవిష్కరించారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఆకుల నరసన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇక్రమ్ సికిందర్, గుమ్మడి రాజకుమార్, పడాల శ్రీజ, అజయ్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల వెంకటేష్, బోనాల అశోక్, సముద్రాల రమణరావు, కొలిపాక కనకరాజు, మాజీ కార్పొరేటర్ మీస రమాదేవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, రావణవేణి సంపత్, పంజాల శ్రీనివాస్ గౌడ్, కాసవేణి భూమయ్య, రాచర్ల పద్మ, ప్రభాకర్ రెడ్డి, వెలిచాల ప్రజా కార్యాలయ సిబ్బంది ఎం.డీ. ఖాజా, గుర్రం రాజేశ్వర్ రెడ్డి, కొండా పరశురామ్ గౌడ్, తడకపల్లి రవీందర్, బ్రహ్మచారి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# సేవాభావం అంకితభావంతో విధులు నిర్వహించి భద్రత కల్పించాలి

● రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ● రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారికి ప్రశంసాపత్రాలు





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** సేవాభావం అంకితభావంతో విధులు నిర్వహించి భద్రత కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత మాట్లాడారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆధ్వర్యంలో దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధిని సాధించిందని చెప్పారు. సమాజంలో సామరస్యం, ప్రజల మధ్య ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా ఉండటమే పోలీసుల లక్ష్యమని వివరించారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తే మరింత సురక్షితమైన, ప్రశాంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఎస్ ఏసీపీలు రవీందర్, ప్రవీణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు, ఏఓ శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, రమేష్, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్, సందీప్, సంధ్య, సీసీ సందీప్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం

● జాతీయ జెండా ఎగురవేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్



**హైదరాబాద్ ఆగస్టు 15 (ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ భగాయత్‌లోని మేదరుల ఆత్మగౌరవ భవన నిర్మాణ స్థలంలో తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మేదరి మహేంద్ర సంఘానికి కేటాయించిన స్థలంలో ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ రూ.15 లక్షల నిధులు కేటాయించారని తెలిపారు. జూలై 19న జరిగిన సమావేశంలో కోన మారుతి దంపతులు రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారని వెల్లడించారు. మేదరి మహేంద్ర బంధువుల సహకారంతో భవనం చుట్టూ కాంపౌండ్ వాల్, కార్యాలయం తదితర అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేయాలని కోరారు. ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సహకరిస్తున్న ఉప్పల్ మండల మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు బొల్లం చంద్రమౌళి, కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మేదరి మహేంద్ర సమాజానికి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచే భవన నిర్మాణం అభివృద్ధిలో తెలంగాణవ్యాప్తంగా ఉన్న మేదరి మహేంద్ర బంధువులందరూ భాగస్వాములు కావాలని సంఘం పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్ మాట్లాడుతూ మేదరి మహేంద్ర సమాజానికి ఇటీవల డిపిటి జాబితాలో గుర్తింపు లభించిన నేపథ్యంలో ఢిల్లీ నుంచి డిపిటీ డెవలప్‌మెంట్ బోర్డు సభ్యుడు భరత్ భూషన్ ఆహ్వానించి డెకరేషన్ విభాగం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సంఘంలోని అన్ని విభాగాలు మరింత క్రియాశీలంగా పనిచేసి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. జెండా వందనం అనంతరం డెకరేషన్ విభాగం సభ్యులకు ప్రభుత్వం నుంచి వచ్చిన లేబర్ కార్డులను రాష్ట్ర కమిటీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కుమార్ మహేంద్ర, రాజకీయ చైతన్య వేదిక అధ్యక్షుడు బొల్లం చంద్రమౌళి, డెకరేషన్ విభాగం అధ్యక్షుడు సంరికంటి చంద్రశేఖర్, సోషల్ మీడియా అధ్యక్షుడు ప్యారసాని శ్రీనివాస్, రాజకీయ చైతన్య వేదిక ప్రచార కార్యదర్శి వాసం నరేష్ తదితరులు పాల్గొన్నారు. డెకరేషన్ విభాగం నాయకులు అంగళ్ల శ్రీనివాస్, డి.మురళీకృష్ణ, దేవరాజు, పిల్లి రవి, ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు రేపాల వీరస్వామి, ఉప్పలయ్య, సులువ ఆంజనేయులు, ఎలమల శ్రీనివాస్, పులి శ్రీశైలం, కోన యాదగిరి, తుమ్మల సందీప్, ఇందూరి మధు తదితరులు హాజరయ్యారు.

## ఆటో యూనియన్ల జేఏసీ గౌరవ అధ్యక్షులుగా వ్యాల్ల హరీష్ రెడ్డి



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ పెద్దపల్లి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆటో డ్రైవర్ల సంక్షేమానికి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న, మృతి చెందిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు అండగా నిలుస్తూ 42 మంది ఆటో డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున మొత్తం రూ.4,20,000 ఆర్థిక సహాయం అందించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి ఆటో జేఏసీ నాయకులను ఆహ్వానించి, వారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమైన విషయమని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం వ్యాల్ల హరీష్ రెడ్డి చేస్తున్న సేవలను మరింత విస్తృతం చేయాలనే ఉద్దేశంతో ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా ఇన్‌చార్జి ఉ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెల్లిపోతుల కుమార్, జిల్లా కన్వీనర్ ఎగనంధుల నాంపల్లి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె. జబ్బర్ నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తానని, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తానని వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీసీ పట్టణాధ్యక్షుడు బురాన్, బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, నాయకులు యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, మేకల రామస్వామి, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో ప్రతి వ్యక్తి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలి

**ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



**మహేశ్వరం ఆగస్టు 15, (ది క్రైమ్ న్యూస్):** దేశభక్తి జాతీయ సమైక్యత మరియు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను నిర్వర్తించేలా కృషి చేయాలని మహేశ్వరం ఎంపీడీవో ఎస్ శారదమ్మ పిలుపునిచ్చారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వరం ఎంపీడీఓ ఎస్ శారదమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం శారదమ్మ స్వాతంత్ర్య సమర చరిత్ర, స్వాతంత్ర్యం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను కొనియాడారు.

## మహనీయుల ఆశయాలు నెరవేర్చాలి: రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య



**సుల్తానాబాద్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన అమరవీరులు, మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చాలని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఉప్పన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య పిలుపునిచ్చారు. శనివారం ఉప్పన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. దేశభక్తిని పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను చాటుతూ విద్యార్థులు చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య ప్రత్యేక చొరవ తీసుకుని, జూన్, జూలై మాసాలలో 100 శాతం హాజరు పాఠశాలకు హాజరైన పదిమంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల పిల్లలు బాగా చదువుకొని, క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదిగి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. దేశ రక్షకులు, సమాజ సేవకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రైవేట్ పాఠశాలలు ఉండవని, కానీ మనదేశంలో అవి రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని ఈర్ల సమ్మయ్య ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది తల్లిదండ్రులు ప్రభుత్వ బడికి పంపకుండా ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయని పేర్కొన్నారు. ప్రైవేటు విద్యా విధానం భావితరాలకు అంత మంచిది కాదని, ఈ నిజాన్ని తల్లిదండ్రులు, ప్రజలు గుర్తెరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెండ్లి స్వరూప, ఉపాధ్యాయ బృందం అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల ప్రవంతి, సరిత, పిల్లల తల్లిదండ్రులు నోముల కిరణ్, ముస్కు శివరామకృష్ణ, ముసుకు సతీష్‌లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం

**పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా వేడుకలు: అంబేద్కర్ కృషిని కొనియాడిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు**

**సుల్తానాబాద్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్):** మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడానికి లక్షలాది మంది చేసిన పోరాటాలు, వేలాది మంది అమరవీరుల ప్రాణ త్యాగాలే కారణమని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నారాయణ దాస్ అశోక్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కలిసి జాతీయ పిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల అసమాన త్యాగాలను, దేశం కోసం ప్రాణాలర్పించిన అమరుల వీరత్వాన్ని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చేసిన నిరంతర కృషిని, మన భారత రాజ్యాంగ విశిష్టతను ఈ సందర్భంగా విపులంగా వివరించారు. స్వాతంత్ర్య దినోత్సవం అనేది కుల, మత, ప్రాంత బేధాలకు అతీతంగా దేశప్రజలందరూ ఏకతాటిపై జరుపుకునే గొప్ప జాతీయ పండుగ అని పేర్కొన్నారు. ఈ శుభసందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు వారు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పింతకింది చంద్రమౌళి, సభ్యులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ముత్యాల కృష్ణమూర్తి, శ్రీరాముల సురేష్, ఈదునూరి జైపాల్, బోగాల నాగరాజు, కొలిపాక కృష్ణ, రావుల చంద్రమౌళి, ఉప్పు శ్రీనాథ్, కిరణ్ తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## చేగుర్తి, చర్ల బూత్కూర్, మగ్గంపూర్ గ్రామాల్లో ఘనంగా మహిళా కమిటీల ఎన్నిక





**కరీంనగర్ టౌన్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని చేగుర్తి, చర్ల బూత్కూర్, మగ్గంపూర్ గ్రామాల్లో మహిళా గ్రామ కమిటీలను ఘనంగా ఎన్నుకున్నారు. కరీంనగర్ రూరల్ మండల ఇన్‌చార్జ్ దండు వరలక్ష్మి మాదిగ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన మహిళా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకురాలు గద్దం కొమురక్క, దండు అంజయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ సభ్యులు గ్రామాల్లోని మహిళల సమస్యల పరిష్కారానికి, వారి ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా ఎన్నికైన కమిటీల వివరాలు: చేగుర్తి గ్రామం: మహిళా కమిటీ అధ్యక్షురాలుగా ఆరేపల్లి సుకన్య ఎన్నికయ్యారు. ఈ కమిటీలో సభ్యులుగా గాలిపెల్లి సరిత, కావ్య, వనిత, వసంత, రాజవ్వ, లక్ష్మి తదితరులు ఎన్నికయ్యారు. చర్ల బూత్కూర్ గ్రామం: మండల ఇన్‌చార్జ్ దండు వరలక్ష్మి మాదిగ సమక్షంలో అక్కడ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షురాలితో పాటు స్రావణి, రేణుక, పద్మ, కొరవ అనసూయ, రాజేశ్వరి, చిలకమ్మ, కవిత, లక్ష్మి, రమ్య తదితరులు పాల్గొన్నారు. మగ్గంపూర్ గ్రామం: ఈ గ్రామంలో మాదిగ మహిళా కమిటీ అధ్యక్షురాలితో పాటు చైతన్య, నిర్మల, సంధ్య, కృష్ణవేణి తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నికై బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల మహిళలు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుద్దాల గ్రామంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మైకుల్లో జాతీయగీతం, విద్యార్థులకు గ్లాసులు, సిబ్బందికి దుస్తుల పంపిణీ**

**సుల్తానాబాద్, ఆగస్టు 15(ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా ఒక వినూత్న నిర్ణయానికి శ్రీకారం చుట్టింది. ఇకపై ప్రతిరోజు ఉదయం సరిగ్గా 9:00 గంటలకు గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న మైకుల ద్వారా జాతీయగీతం (జనగణమన) వినిపించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జాతీయగీతం వచ్చే సమయంలో గ్రామ ప్రజలందరూ తాము ఉన్న చోట్లే నిలబడి, గీతాన్ని గౌరవించవలసిందిగా గ్రామ సర్పంచ్, పాలకవర్గం పిలుపునిచ్చింది. స్వాతంత్ర దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకుని సుద్దాల గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల తాగునీటి అవసరాల కోసం ఒకటో వార్డు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, క్యాదాసి తిరుపతి తమ సొంత ఖర్చులతో 50 స్టీల్ గ్లాసులను బహూకరించారు. అదేవిధంగా, గ్రామాభివృద్ధిలో నిరంతరం శ్రమిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రత్యేకంగా ఉచిత దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు సుద్దాల గ్రామ సర్పంచ్ సంపత్ యాదవ్, ఉప సర్పంచ్ గుజ్జ వెంకన్న నాయకత్వం వహించారు. వారితో పాటు వార్డు సభ్యులు ముత్యాల శ్రీనివాస్, మేడి దేవేందర్, అవునూరి భారతి, డి. అనిల్, ముత్యం పద్మ, అవునూరు సదయ్య, చిక్కులపల్లి విజయలక్ష్మి, కదారి స్వప్న, తొగరి అజయ్ మాజీ ఎంపీటీసీ సంకసపల్లి లక్ష్మయ్య, వివరమునేని శ్రీనివాసరావు, ఐ. సతీష్ యాదవ్, బొంకురి బలయ్య యాదవ్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## 23వ డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్స వేడుకలు



**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 23వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ సిలివేరి రవి యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుదామని వివరించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ నల్లాల ప్రణీత్, నీలి రాజ్ కుమార్, కల్వల సంతోష్, ప్రశాంత్, అశోక్, సమ్మయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బిజెపి పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గోదావరిఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్యఅరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ ఐక్యత మరియు ప్రజాసేవ పట్ల ప్రతి ఒక్కరూ అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు బీజేపీ రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్యఅరుణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరంలో ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, దేశభక్తి, సేవా స్ఫూర్తి నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని లావణ్య పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత, సాంకేతికత, మౌలిక వసతులు, ప్రపంచ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందన్నారు. స్వాతంత్ర్యం మనకు హక్కులను మాత్రమే ఇవ్వలేదు. దేశం పట్ల బాధ్యతను కూడా ఇచ్చింది. దేశం కోసం మన వంతు కృషి చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు అందించే నిజమైన నివాళి" అని సోమారపు లావణ్య అన్నారు. ఈ సందర్భంగా రామగుండం కార్పొరేషన్ పరిధిలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం ముందు--మనం తరువాత అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగి, బలమైన, సమృద్ధి చెందిన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సోమారపు లావణ్య ఆకాంక్షించారు.

# ధర్మపురి పట్టణంలోఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**ధర్మపురి, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. శనివారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగన భట్ల దినేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఆయన స్మరించుకున్నారు. దేశ సమగ్రత, అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని నాయకులకు ఈ సందర్భంగా దినేష్ పిలుపునిచ్చారు. అనంతరం ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు. ధర్మపురి పురపాలక సంఘం కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి స్వాతంత్ర సమరయోధులు, దేశంకోసం ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. బిఆరెస్ పార్టీ మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణకు ముందు ఆయన డా. బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు, నోట్ బుక్కులను పంపిణీ చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి బాటలో నేటి యువత నడవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**లక్షెట్టిపేట, ఆగష్టు 15 (ది క్రైమ్ న్యూస్):** మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని జాతీయ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ లో సీఐ రమణ మూర్తి, మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ దొంత అంజలి,బీ ఆర్ ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులుతమ కార్యాలయాల్లో, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం భూమక్క, వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏ ఓ శ్రీకాంత్, ఏంపీడీఓ కార్యాలయంలో మధుసూదన్, ఏంఈఓ శైలజ, ఐక్య వ్యాపార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు మైలారపు సుధాకర్,పలు గ్రామాల్లో సర్పంచ్ లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు జెండా ఎగురవేసి వందనం చేశారు.డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సంతోష్ మహాత్మ జెండా ఎగురవేసి వందనం చేశారు.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దిలీప్ కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు.ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు బోనగిరి కుమార్ జెండా ఎగురవేసి వందనం చేశారు.అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 15:** స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అంతకుముందు జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, నేటి స్వేచ్ఛ వెనుక ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజలు బాధ్యతతో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఉద్యోగులు నిబద్ధతతో సేవ చేయాలని, దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు కలలు కన్న సమసమాజ స్థాపన, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందని, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరేలా అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ ప్రజలందరూ పరస్పర సోదరభావంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా సమష్టి కృషి చేయాలని, ఖమ్మం జిల్లాను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షారైనా, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకటరెడ్డి, ఈఈ మహేష్ బాబు, కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**లక్షెట్టిపేట, ఆగష్టు 15, (ది క్రైమ్ న్యూస్):** ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ భవన్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బోనగిరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా దూడ సందీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా చీకటి తిరుపతి, కోశాధికారిగా వొజ్జల(చింతల) శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా బోనగిరి మహేష్, ఉపాధ్యక్షులుగా కొండజీ శ్రీనివాస్, బోరె రమేష్, ప్రధాన సలహాదారులుగా నేరెళ్ల లక్ష్మీ రాజం, సలహాదారులుగా మల్యాల సంతోష్, పిట్టల రాకేష్, ప్రచార కార్యదర్శిగా చీకటి సాయి కిరణ్ లను ఎన్నుకున్నారు. 2026 నుంచి 2028 వరకు నూతనంగా ఎన్నికైన ఈ కార్యవర్గానికి పలువురు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోనగిరి కుమార్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో పనిచేసే పాత్రికేయులు తమ జీవితంలో ఎదురయ్యే కష్ట, నష్టాలకు బెదిరిపోవద్దన్నారు. మహాత్మ గాంధీ చెప్పినట్లు సేవా గుణంతో పాత్రికేయులుగా పని చేయాలని నూతన కమిటీకి, సభ్యులకు సూచించారు. సమాజం కోసం పని చేసే క్రమంలో ఎన్నో రకాల ఇబ్బందులుంటాయని తెలిపారు. పాత్రికేయునిగా మన వంతు కర్తవ్యం నిర్వర్తిస్తే సమాజ సేవ చేసినట్లేనని మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తిరుపతి, ప్రసాద్, శ్రీనివాస్, రాజశేఖర్, నారాయణ తదితరులున్నారు.

# స్వతంత్ర సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## సర్పంచ్ వేల్పుల వెంకట్రావమ్మ వెంకటేశ్వర్లు





**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మధిర మండలం సిద్దినేని గూడెం (మర్లపాడు) గ్రామపంచాయతీ నందు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ వేల్పుల వెంకట రామమ్మ ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్రావమ్మ,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ సమాజ అభివృద్ధికి కలిసి పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణ, ఉప సర్పంచ్ రాము మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కటికల సత్యనారాయణ రెడ్డి, సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి, సెక్రటరీ స్వాతి కొంగల వీరస్వామి వార్డ్ నెంబర్ సురేష్ పవన్ కళ్యాణ్ (జర్నలిస్ట్) గ్రామ పెద్దలు ఎక్స్ సర్పంచ్లు వార్డ్ నెంబర్లు పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైదల్లి పురం గ్రామపంచాయతీ నందు ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ నెల్లూరి ధనలక్ష్మి




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా,దేశభక్తి భావాలనడుమకొనసాగుతున్నాయి.ఈసందర్భంగా సైదల్లపురం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం నాడు స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైదల్లపురం గ్రామ సర్పంచ్ నెల్లూరు ధనలక్ష్మి జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివర్ణ పతాకానికి ఘనంగా గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన స్వతంత్ర సమరయోధుల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని, శాంతిభద్రతల పరిరక్షణలో తమ బాధ్యతను విస్మరించకూడదని పేర్కొంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సూరంశెట్టి నాగభూషణం , గ్రామం ఉప సర్పంచ్, ఫకీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు కమలాకర్ సిద్దినేని గూడెం సర్పంచ్ వెంకట్రావమ్మ సొసైటీ చైర్మన్ కటికల సీతారామరెడ్డి సెక్రటరీ రామకృష్ణ వేల్పుల పవన్ కళ్యాణ్ (జర్నలిస్ట్ )గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం గ్రామంలో ఇద్దరు అపరిచిత వ్యక్తులను పట్టుకున్న ఎస్సై విశ్వతేజ్



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** మధిర మండల పరిధిలోని మల్లారం గ్రామంలో అపరిచిత వ్యక్తుల సంచారం స్థానికంగా భయభ్రాంతులకు గురిచేసింది. గ్రామంలో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద రీతిలో తిరుగుతుండటాన్ని గమనించిన గ్రామస్తులు అప్రమత్తమై గురువారం నాడు రాత్రి వారిలో ఒకరిని వెంబడించి పట్టుకోగా, భయభ్రాంతులకు గురైన మరో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, తొలి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పరారైన రెండో వ్యక్తి కోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టి అతన్ని కూడా విజయవంతంగా పట్టుకున్నట్లు మధిర రూరల్ ఎస్సై విశ్వతేజ తెలిపారు. ప్రస్తుతం పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారిస్తున్నామని ఎస్సై వెల్లడించారు. పూర్తి విచారణ జరిపితేనే వారు దొంగలా లేదా ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారా అనే పూర్తి స్పష్టత వస్తుందని స్పష్టం చేశారు. సోషల్ మీడియా యూజర్లకు పోలీసుల విజ్ఞప్తి అపరిచిత వ్యక్తుల వ్యవహారానికి సంబంధించి పూర్తి వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు పోస్టులు పెట్టవద్దని రూరల్ ఎస్సై విశ్వతేజ కోరారు. ఇలాంటి వదంతుల వల్ల గ్రామాల్లోని ప్రజలు భయభ్రాంతులకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా యూజర్లు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా, కేవలం పోలీసులు అందించే అధికారిక సమాచారాన్ని మాత్రమే పోస్ట్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రక్తదానంతో మానవత్వం చాటిన ఆలయ ఫౌండేషన్

## తలసేమియా చిన్నారుల కోసం 60 మంది రక్తదానం



**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గంగానగర్‌లోని 5వ డివిజన్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 5వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్, మాజీ కార్పొరేటర్ అయిత శివ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 60 మంది రక్తదానం చేశారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అండగా నిలిచేందుకు సేకరించిన రక్తాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ, మంచిర్యాలకు అందజేశారు. ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్ 25వ సారి రక్తదానం చేయగా, ఎలమర్తి శిరీష్ 6వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొని రక్తదాతలను అభినందించారు. తలసేమియా చిన్నారుల ప్రాణాలకు రక్తదానం ద్వారా భరోసా కల్పించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.

# ఖమ్మంలో ఘనంగా 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అధినేత వి. హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 15:** ఖమ్మం నగరంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అధినేత ప్రముఖ విద్యావేత్త వి.హరినాథ్ బాబు జన్మదిన వేడుకలు శనివారం మై డ్రీమ్ ప్రాజెక్ట్స్ కార్యాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సంస్థ డైరెక్టర్లు, మార్కెటింగ్ సిబ్బంది, ఏజెంట్లు భారీ సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బందికి కొండంత అండ - హరినాథ్ బాబు మంచితనం తన వద్ద పనిచేసే ఉద్యోగులు, మార్కెటింగ్ టీమ్‌ను కేవలం సిబ్బందిగా కాకుండా సొంత కుటుంబ సభ్యులుగా భావించే హరినాథ్ బాబు ఈ సందర్భంగా తన మార్కెట్ టీమ్‌కు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఎటువంటి ఒడిదుడుకులు ఎదురైనా, మార్కెటింగ్ ఏజెంట్లు, డైరెక్టర్లకు 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రియల్ ఎస్టేట్ మందగమనంలో ఉన్నప్పటికీ, తమను ఎంతో ఆప్యాయంగా ఆదుకుంటూ ముందుకు నడిపిస్తున్న ఆయన ఉదారతపై ఏజెంట్లు, డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. నమ్మకానికి మారుపేరుగా మై డ్రీమ్ ప్రాజెక్ట్స్ పోటీ వాతావరణంలోనూ ఎన్నో ఏళ్లుగా అనేక సవాళ్లను ఎదుర్కొంటూ సంస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న హరినాథ్ బాబు నాయకత్వాన్ని ప్రతిఒక్కరూ కొనియాడారు. ఖమ్మం జిల్లాలోనే 'మై డ్రీమ్ ప్రాజెక్ట్స్' అంటే నమ్మకానికి, విశ్వాసానికి మారుపేరుగా నిలిచిందని మార్కెటింగ్ టీమ్ సభ్యులు తమ సంతోషాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం వేడుకలకు విచ్చేసిన మార్కెటింగ్ సిబ్బంది, డైరెక్టర్లు అందరికీ సంస్థ తరఫున పసందైన విందు భోజనాలను ఏర్పాటు చేశారు.

# మహిళా సేవ రత్న అవార్డు అందుకున్న నిస్సి

## నిస్సి సేవలు కొనియాడిన ఎమ్మెల్సీ పోతుల సునీత



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకొని తేజోద్భవం సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజ సేవలో విశేష కృషి చేసిన పలువురు మహిళలకు మహిళా సేవా రత్నం'అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ పోతుల సునీత చేతుల మీదుగా, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గాయత్రి పర్యవేక్షణలో అవార్డులను అందజేశారు. సామాజిక సేవ, రక్తదానశీ అనాథ మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించడం. ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని పేదలకు పంచడం మరి ముఖ్యంగా ఆదరణ వృద్ధుల ఆశ్రమం స్థాపించి ఎందరోకో అభాగ్యులకు అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి ప్రేమని పంచడం చైతన్య కార్యక్రమాల్లో నిరంతరం శ్రమిస్తూ సమాజానికి ఆదర్శంగా ఈ ప్రతిష్టాత్మక 'మహిళా సేవా రత్నం' అవార్డులను అందుకున్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ,మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు వస్తూ, సామాజిక సేవా రంగంలో కూడా తమ ప్రత్యేకతను చాటుకోవడం అభినందనీయం. నిస్సి చేస్తున్న సేవలకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషకరం" అని కొనియాడారు. అవార్డు గ్రహీత నిస్సిని పలువురు ప్రముఖులు మరియు స్థానికులు అభినందించారు. తమ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన తేజోద్భవం సేవాట్రస్ట్ నిర్వాహకులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్య ద్వారానే సామాజిక వికాసం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 15:** విద్య ద్వారానే సామాజిక వికాసం సాధ్యం అవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అక్షరమే ఆయుధంగా మలుచుకొని తెలంగాణ బిడ్డలు చదువుకొని బాగా ఎదగాలన్నారు. అక్షరం ద్వారానే అంతరాలు లేని సమాజం నిర్మాణ అవుతుందన్నారు. శనివారం మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులను క్షేత్ర స్థాయిలో డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణ పనుల్లో ఎక్కడ ఆలస్యం అలసత్వం ఉండకూడదని గుత్తేదారులకు, అధికారులకు తెలిపారు. యంగ్ ఇండియా పాఠశాల పనులను మరింత వేగవంతం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచుకుని, పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న తరగతి గదులను, హాస్టల్ సముదాయాలను, సైన్స్, కంప్యూటర్స్ ఇతర ల్యాబ్ భవనాలను డిప్యూటీ సీఎం పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్ లో జరుగుతున్న నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జూనియర్ హాస్టల్స్ విభాగానికి సంబంధించి నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే మూడు పూర్తయ్యాయని అధికారులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఇతర నిర్మాణాలను కూడా కేలండర్ ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అందరూ ఒకేచోట చదువుకోవాలని లక్ష్యంతోనే ఈ పాఠశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఒకే చోట విద్యను అభ్యసిస్తే వసుదైక కుటుంబ భావన అందరిలోనూ ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఈ బుగ్గయ్య, ఆర్ అండ్ ఎస్ ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# "నేను రాను బిడ్డో నుంచి.. ఇక్కడే బాగుంది వరకు"

- పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు కొత్త రూపం
- ప్రజల్లో పెరిగిన నమ్మకం
- డాక్టర్ శ్రీధర్ సేవలకు అరుదైన గౌరవం
- పెద్దపల్లి ప్రభుత్వ దావఖానపై ది క్రైమ్ న్యూస్ స్టోరీ...



ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ శ్రీధర్

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** ఒకప్పుడు ప్రభుత్వ దవాఖాన పేరు చెబితేనే చాలామంది వెనకడుగు వేసేవారు. "నేను రాను బిడ్డో.. సర్కారు దావఖానకు" అనే స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో ఒక అపనమ్మకం ఉండేది. వైద్యం సరిగా అందదనే భయం.. సమయానికి డాక్టర్ అందుబాటులో ఉండరనే భావన.. సౌకర్యాల కొరత.. నిర్లక్ష్యం వంటి విమర్శలు ప్రభుత్వ వైద్య రంగాన్ని వెంటాడేవి. కానీ పరిస్థితులు మారితే ప్రజల మాట కూడా మారుతుంది. "ప్రైవేట్ ఆసుపత్రికే ఎందుకు వెళ్లాలి.. మన ప్రభుత్వ దవాఖానలోనే మంచి వైద్యం దొరుకుతోంది" అనే నమ్మకం కలిగేలా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సేవల తీరు మారుతున్నదనే అభిప్రాయం ప్రజల్లో బలపడుతోంది.

ఈ మార్పులో వైద్యుల నిబద్ధత, సిబ్బంది సేవాభావంతో పాటు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే. శ్రీధర్ పాత్ర ప్రత్యేకంగా నిలుస్తోంది.

ప్రభుత్వ ఆసుపత్రి అంటే పేదలకు చివరి ఆశ్రయం మాత్రమే కాదు.. మంచి వైద్యం అందించే తొలి ఎంపిక కూడా కావచ్చని నిరూపించాల్సిన బాధ్యత వైద్య వ్యవస్థపై ఉంది. ఆ దిశగా డాక్టర్ శ్రీధర్ పనిచేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. రోగిని కేవలం ఒక కేసుగా కాకుండా.. ఒక మనిషిగా చూడటం, అతని బాధను అర్థం చేసుకోవడం, భరోసా కల్పించడం వైద్య సేవల్లో కీలకం. మందు కంటే ముందు ధైర్యం ఇచ్చే వైద్యుడు.. రోగి సగం బాధను అక్కడికక్కడే తగ్గించగలడు. అందుకే డాక్టర్ శ్రీధర్ సేవలు కేవలం వైద్యానికి పరిమితం కాకుండా.. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి.

కార్పొరేట్ ఆసుపత్రుల్లో భారీ ఖర్చులు భరించలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులే ప్రధాన ఆధారం. అలాంటి చోట వైద్య నాణ్యత, అందుబాటు, బాధ్యత, మానవీయత పెరిగితే.. అది కేవలం ఆసుపత్రి అభివృద్ధి కాదు, వేల కుటుంబాలకు ఆర్థిక భరోసా.

డబ్బున్నవాడికి కార్పొరేట్ ఆసుపత్రి ఒక ఎంపిక కావచ్చు.. పేదవాడికి ప్రభుత్వ దవాఖాన ఒక ఆశ. ఆ ఆశను నమ్మకంగా మార్చుతూ కార్పొరేట్ వైద్యానికి ధీటుగా పేదలకు అండగా సేవలు అందుతున్నాయి.

డాక్టర్ శ్రీధర్‌కు ప్రజల్లో ఏర్పడిన నమ్మకానికి మరో ఉదాహరణ ఆయన బదిలీ వ్యవహారం. ఆయన బదిలీపై వెళ్లనున్నారని తెలిసినప్పుడు ప్రజలు స్పందించారు. ప్రభుత్వ ఉద్యోగి బదిలీ అంటే సాధారణంగా పెద్దగా పట్టించుకోని ప్రజలు.. ఒక ప్రభుత్వ వైద్యుడు వెళ్లిపోతున్నాడంటే మాత్రం "ఇక్కడే ఉండాలి" అంటూ పట్టుబట్టడం విశేషం.

ఇది ఒక వైద్యుడిపై వ్యక్తిగత అభిమానం మాత్రమే కాదు. తమకు అందుబాటులో ఉన్న వైద్య సేవలు కొనసాగాలనే ప్రజల ఆకాంక్ష.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పెద్దపల్లి కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య రంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు డాక్టర్ కే. శ్రీధర్‌కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందడం ఆయన సేవలకు లభించిన మరో గుర్తింపు.

అది కేవలం ఒక ప్రశంసా పత్రం కాదు. ప్రభుత్వ దవాఖానలో పనిచేసే వైద్యుడికి ప్రభుత్వ గుర్తింపు.. ప్రజల నమ్మకానికి ముద్ర. అమ్మ జన్మనిస్తే.. ప్రాణాలను కాపాడి కొత్త జీవితం అందించేది వైద్యుడు. రోగి నాడిని పట్టుకుని వ్యాధిని గుర్తించడమే కాదు.. రోగి మనసును అర్థం చేసుకుని భరోసా ఇవ్వగలిగినప్పుడే వైద్య సేవ సంపూర్ణమవుతుంది. ఆ బాధ్యతను సేవగా భావించే వైద్యులు ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉన్న పాత అపోహలు క్రమంగా తొలగిపోతాయి. "సర్కారు దావకాన అంటే వద్దు" అనే పరిస్థితి నుంచి.. "సర్కారు దావకానలోనే వైద్యం చేయించుకుందాం" అనే నమ్మకం వరకు తీసుకురావడమే నిజమైన మార్పు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి విషయంలో ఆ మార్పుకు డాక్టర్ కే. శ్రీధర్ వంటి వైద్యుల సేవలు బలం కావడం అభినందనీయం. ప్రశంసా పత్రం చేతిలోకి వచ్చింది.. కానీ అసలైన అవార్డు మాత్రం ప్రజల గుండెల్లో దక్కింది. పేదలకు వైద్యం అందించే దవాఖాన.. ప్రజలకు భరోసా ఇచ్చే వైద్యుడు.. సేవకు గుర్తింపుగా వచ్చిన సన్మానం – ఇదే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త కథ....

## దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**- మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం - టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ - ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు - జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్దేటి రమేష్ బాబు**




**ఖమ్మం ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్) ఆగష్టు 15:** దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడ్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

**జాతీయ జెండాను ఆవిష్కరించిన బీసీ సంఘం నాయకులు**

**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ముసిపట్ల లక్ష్మి నారాయణ తెలంగాణ వంజరి సంఘం మాజీ జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్, లవంగ శ్రీనివాస్, ముల్లె లింబాద్రి, పాపంక శ్రీనివాస్, పిండేరి శ్రవణ్, రాపర్తి రవి, తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దేవళ్ల దినేష్ ఆధ్వర్యంలో... బైక్ ర్యాలీ





**ఖమ్మం, (ది క్రైమ్ న్యూస్):** 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వైరాలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.. దేవళ్ల దినేష్ ఆధ్వర్యంలో యువకులు 50 బైకులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు... అంతేకాకుండా 80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేకును కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు... ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని.. మహానుభావుల పోరాట స్ఫూర్తితో అందరూ ముందుకెళ్లాలని ఆకాంక్షించారు...

## మువ్వన్నెల జెండా రెపరెపలతో మురిసిన భారతావని



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కొండాపూర్, మసీద్‌బండ చౌరస్తాలో శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో రుధిర ధారలు ఈ నేలను ముద్దాడిన ఫలితంగా, మహాత్ముల త్యాగాలు, వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధుల బలిదానాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. అహింసే అసలైన ఆయుధమని మహాత్మా గాంధీ ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగించాలని, దేశ గొప్పతనాన్ని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భారతదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడు సగర్వంగా తలెత్తుకుని స్వేచ్ఛా వాయువు పీల్చుకుంటున్న ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ వారు శుభాకాంక్షలు తెలిపారు.

## "స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నోచుకోని రైతువేదిక"

**అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రైతువేదిక పరిధిలోని రైతులు**




**కందుకూరు, ఆగస్టు 15, (ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు నోచుకోని రైతు వేదిక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న రైతు వేదిక పరిధిలోని రైతులు. వివరాల్లోకి వెళితే కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో పులిమామిడి, దన్నారం, చిప్పలపల్లి, మురళి నగర్, పెద్దమ్మ తండా, గ్రామాలకు కలిపి పులిమామిడి గ్రామంలో రైతు వేదికను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిందని ప్రతి జెండా పండుగకు జెండా కార్యక్రమం నిర్వహించేదని రైతులు తెలిపారు. ఏమైందో ఏమో ఆ రైతు వేదికలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. చుట్టుపక్కల ఉన్న రైతులను కొంతమందిని వివరణ కోరగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. ఇదే విషయంపై రైతు వేదిక ఏ ఈ ఓ ను "ది క్రైమ్ న్యూస్" ప్రతినిధి వివరణ కోరగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఆదేశం మేరకు మండల వ్యవసాయ కార్యాలయాల్లోనే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించామని తెలిపాడు. రైతు వేదికలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తే మెయింటెనెన్స్ నిధులు ఏమీ రావంటూ, అతను సమాధానం ఇచ్చారు. ఇకనుండైన రానున్న రోజుల్లోనైన పులిమామిడి రైతు వేదికలో రైతులు స్వచ్ఛందంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేల స్వాతంత్ర, గణతంత్ర, దినోత్సవాలు నిర్వహించాలని కందుకూరు మండల వ్యవసాయ శాఖ అధికారిని పులిమామిడి రైతు వేదిక పరిధిలోని రైతులు కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా యాత్ర...




**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్ ):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు భారతదేశ ఔన్నత్యాన్ని, త్రివిధ దళాల శక్తిసామర్థ్యాలను, దేశ సంస్కృతి సంప్రదాయాలను తెలియజేసేలా వందేమాతరం నినాదంతో త్రివర్ణ పతాకాలను చేతబూని, గుండెల నిండా దేశభక్తిని నింపుకొని మధిర పట్టణంలో శుక్రవారం నాడు కొనసాగిన తిరంగా యాత్ర ప్రజలలో చైతన్యాన్ని నింపింది. బిజెపి మధిర మండల పట్టణ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతీయ చైతన్య కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి, శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణంలోని భరత్ ఈ టెక్నో స్కూల్, నారాయణ టెక్నో స్కూల్, జీవి అకాడమీ విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు మేధావులతో పాటు నాయకులు ముఖ్య అతిథులుగా మందడపు సుబ్బారావు గారు, ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణాకర్ బిజెపి జిల్లా నాయకులు చిలువేరు సాంబశివరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు పాపట్ల రమేష్, దుద్దుకూరి కార్తీ క్ మండల పదాధికారు లు పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, దోర్నాల రవీంద్ర గడ్డం. భవాని, కనక పూడి రమేష్, గౌసుద్దీన్, బొడ్డు మాధవ సాయి యువ మోర్చా మండల నాయకులు మాదిరాజ్ సాయిరాం బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ బీజేపీ నాయకులు పగడాల నాగేంద్రబాబు చక్రవర్తుల వరదరాజన్ బొడ్డు రామకృష్ణ నాగరాజు పది మల పింజారి కాజా మియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపాలిటీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందనం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,ఈ పవిత్రమైన రోజున మువ్వన్నెల జెండాను ఎగురవేసే మహాభాగ్యం కలగడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.గాంధీజీ,అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి వేలాది మంది త్యాగధనుల పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ అని కొనియాడారు.ఆ మహనీయుల ఆశయ సాధనకు పునరంకితం అవుతూ, ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి మన మధిరను పచ్చని,సుందర పట్టణంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలోనే పట్టణాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచడంలో అహర్నిశలూ శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్ రాంబాబు, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు మున్సిపల్ సిబ్బంది అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం స్కూల్లో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభను కనబరిచిన..

**అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత**

**మధిర ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మధిర,నియోజకవర్గ ఎర్రుపాలెం మండలం శనివారం నాడు వెంకటాపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినటువంటి వేమిరెడ్డి ఉమాశ్రీకి రూ. 1,500 నగదునీ ప్రథమ బహుమతిగా అలాగే రూ. 1,000 నగదు పొట్టేటి మహేంద్ర రెడ్డికి రెండవ బహుమతిగా దోమందుల చిన్న ముత్తయ్య ట్రస్ట్ నుండి వారి కుమారుడు దోమందుల సామేలు (మాజీ ఎంపీటీసీ) అందజేశారు, విద్యార్థులు చదువులో ఉన్నత విద్య ఉన్నత మార్కులు రాలించినందుకు ఇటువంటి ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడతాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి కర్ణాటి సుధాకర్‌రెడ్డి,వెన్నపూసకృష్ణారెడ్డి, వేముల వెంకటేశ్వరరావు, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి, హైస్కూల్ హెచ్ఎం రత్న మేడం శీలంఅప్పిరెడ్డి, బూసిపల్లి వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం... నిర్లక్ష్యానికి పరాకాష్ట!

● జెండా ఎగరేసి వెళ్లిపోయారు ● కిందకు జారినా పట్టించుకోలేదు! ● స్థానికుల ఫోన్‌లకు స్పందించని ప్రిన్సిపల్ ● ఎంఈఓ జోక్యంతో మళ్లీ పైకి జాతీయ పతాకం

**బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** దేశభక్తిని చాటాల్సిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం జాతీయ జెండాకు అవమానం జరిగిన ఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మిషన్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకుంది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం జెండాను ఎగరేసిన వారు వెళ్లిపోయారు. ఆ తర్వాత జాతీయ పతాకం క్రమంగా కిందకు జారిపోయినా పట్టించుకున్న వారు లేకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. స్థానికులు విషయాన్ని గమనించి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డికి పలుమార్లు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో, చివరకు ఎంఈఓ సురేందర్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎంఈఓ వెంటనే స్పందించి సిబ్బందిని అప్రమత్తం చేయడంతో జాతీయ జెండాను తిరిగి పైకి ఎగరేసి సరిగా కట్టారు. జాతీయ పతాకాన్ని గౌరవంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్న పాఠశాలలో ఇలాంటి ఘటన పునరావృతం కావడంపై సామాజిక కార్యకర్త విజయ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలోనూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇదే ప్రాంగణంలో జాతీయ జెండాకు అవమానం జరిగిందని ఆయన ఆరోపించారు. ఒకసారి జరిగితే పొరపాటు.. పదేపదే జరిగితే నిర్లక్ష్యమేనా? అంటూ ప్రశ్నిస్తున్నారు. జాతీయ పతాకం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే సోమవారం జిల్లా



ఇండియన్ మిషన్ హై స్కూల్‌లో సగానికి జారిన జాతీయ పతాకం

కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తానని తెలిపారు. జాతీయ జెండా కేవలం ఒక వస్త్రం కాదు.. దేశ గౌరవానికి ప్రతీక. దానిని ఎగరేసి వెళ్లిపోవడం కాదు.. అది గౌరవంగా, నిబంధనలకు అనుగుణంగా ఉందో లేదో చూసుకోవడం కూడా బాధ్యతే. దేశభక్తి ప్రసంగాల్లో కాదు.. జాతీయ పతాకాన్ని గౌరవించే బాధ్యతలో కనిపించాలి.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆలపించారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవడం ప్రతి భారతీయుడికి గర్వకారణమన్నారు. బలమైన రాజ్యాంగ, ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్ స్థిరంగా ముందుకు సాగుతోందని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో పరిశ్రమలు, ఐటీ సంస్థలు, పెట్టుబడులు పెరగాలంటే శాంతిభద్రతలు కీలకమని, ప్రజలకు, పరిశ్రమలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు సైబరాబాద్ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజా కేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ హైదరాబాద్ అభివృద్ధికి పోలీస్ శాఖ తన వంతు సహకారం అందిస్తోందన్నారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన నలుగురు పోలీసు సిబ్బందికి ఉత్తమ సేవా పతకాలు, మరో 15 మందికి సేవా పతకాలను సీపీ అందజేశారు. పతకాలు అందుకున్న వారిని అభినందించారు. అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెందిన చిన్నారులకు బహుమతులు అందజేసి, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ (ట్రాఫిక్) సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అదనపు డీసీపీలు, ఏసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.






# పేదలకు నాణ్యమైన సన్నబియ్యం - అర్హులందరికీ రేషన్ కార్డులు

● జిల్లాలో 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ● 30 వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు
● సన్న బియ్యం పథకం దుర్వినియోగం కాకుండా చర్యలు ● ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ సంగారెడ్డి జిల్లా నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదే సమయంలో అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో రేషన్ కార్డు పెద్ద పుస్తకం రూపంలో ఉండేదని, ప్రస్తుతం సులభంగా వెంట తీసుకెళ్లే విధంగా స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అనేక కుటుంబాలు రేషన్ కార్డులు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారులను చేర్చినట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 2 లక్షల 46 వేల 157 కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నామని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి విక్రయించే పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ప్రజలు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఆహారంగా వినియోగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం పథకం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు.రేషన్ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలించడం సరికాదని, అవసరం లేని వారు రేషన్ బియ్యం తీసుకోకుండా ఉండాలని సూచించారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో అమలు చేస్తున్న ఈ పథకం అర్హులైన పేదలకు పూర్తిస్థాయిలో ఉపయోగపడేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రేషన్ ద్వారా అందిస్తున్న సన్నబియ్యం మార్కెట్‌లో కిలోకు సుమారు రూ.60 విలువ కలిగిన నాణ్యమైన బియ్యమని, ఈ బియ్యాన్ని మన రైతుల నుంచే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను ప్రభుత్వం అందిస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో సుమారు రూ.1,050 కోట్ల మేర బోనస్ చెల్లింపులు





జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోనే సుమారు రూ.60 కోట్ల బోనస్ రైతులకు అందిందని తెలిపారు. పెద్దపల్లిలో ఉత్పత్తి అవుతున్న సన్నబియ్యం సిరిసిల్ల, మంచిర్యాల తదితర జిల్లాలకు కూడా సరఫరా అవుతోందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీరాములు, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,అన్ని మండలాల తాసిల్దార్లు మరియు లబ్ధిదారులు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## చందానగర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** చందానగర్ డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేమన కాలనీ, దీప్తిశ్రీనగర్, ఫ్రెండ్స్ కాలనీ, శంకర్ నగర్ ఫేజ్--1, ఫేజ్--2, శివాజీ నగర్, చందానగర్, వేంకటాద్రి నగర్, సత్య ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో జరిగిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛను అనుభవిస్తున్నామని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. అనంతరం మిఠాయిలు పంచుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో శనివారం ప్రగతి ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్, బాలాజీనగర్‌లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ యువత దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ఎన్‌క్లేవ్, బాలాజీనగర్ కాలనీ సభ్యులతో పాటు ఏఆర్‌పీ బృందం సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏఆర్‌పీ బృందం సౌజన్యంతోనూ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## శ్రీ వినాయక కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి, ఆగస్టు 15:(ది క్రైమ్ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ 9వ వార్డులోని శ్రీ వినాయక కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పైతారి మహేష్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి కౌన్సిలర్ అప్పం కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత కొబ్బరికాయ కొట్టి మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్ జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతోపాటు దేశ అభివృద్ధి, సమైక్యత, సౌభ్రాతృత్వం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగుతూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. కాలనీ అభివృద్ధితోపాటు ప్రజల్లో ఐక్యతను పెంపొందించేలా సామాజిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షుడు సామల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు తోటపల్లి వైకుంఠం, రావుల కనకయ్య, కోశాధికారి పసునూటి సుమన్, కాలనీ పెద్దలు రోశిరెడ్డి, తూడి భాస్కర్‌రెడ్డి, గందు శ్రీధర్, తాండూరి రమణారెడ్డి,తిరుపతిరెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య వేడుకలు




**రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం మదీనాగూడలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఆర్ఎస్ కార్యాలయం వద్ద, మక్తా మహబూబ్‌పేట్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల పోరాటాలు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ దేశభక్తితో దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండె దయానంద్, సురేష్ శంకరొళ్ల, గుండె లక్ష్మి, ప్రభు, విష్ణు, కుమార్, మురుగేసన్, ప్రవీణ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిళలకు అండగా - సఖి సేవలు

### మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాల్‌ను సందర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ






**భూపాలపల్లి ఆగస్టు -15:(ది క్రైమ్ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌గౌడ్‌తో పాటు అధికారులు సందర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు సఖి సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి.. సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలను ముఖ్య అతిథులకు వివరించారు. సఖి కేంద్రం ద్వారా వైద్య సేవలు, కౌన్సెలింగ్, న్యాయ సహాయం, తాత్కాలిక వసతి, పోలీస్ సహాయంలిలి వంటి ఐదు రకాల సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఎక్కడైనా ఆపదలో ఉన్నప్పుడు వెంటనే ఉమెన్ హెల్ప్‌లైన్ 181కు సమాచారం అందిస్తే తక్షణమే తగిన సహాయం అందిస్తామని వివరించారు. తెలంగాణలో 181 ఉమెన్ హెల్ప్‌లైన్‌గా సేవలు అందిస్తోందని తెలిపారు. సఖి కేంద్రంలో ఇప్పటివరకు నమోదైన కేసులు, షెల్టర్, రెస్క్యూ, ఉమెన్ హెల్ప్‌లైన్ ద్వారా వచ్చిన కేసుల వివరాలను కూడా ముఖ్య అతిథులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రాధిక, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు, సఖి కౌన్సిలర్ మాధవి, కేస్ వర్కర్ సరిత, డీసీపీయూ యూనిట్ ఇన్‌చార్జి డీసీపీవో వెంకటస్వామి, సిబ్బంది, ఉమెన్ హబ్ ఇన్‌చార్జి కృష్ణ, సిబ్బంది, చైల్డ్‌లైన్ ఇన్‌చార్జి తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.


# విశ్వజి



## ఈ ఫేస్ మాస్క్ రాసుకుంటే.. మీ ముఖం చందమామలా తళతళా మెరిసిపోతుంది, ఎలా చేసుకోవాలంటే?

ఈ ఎండా కాలంలో బయటకు వెళ్లడం తప్పదు. ఇలా బయటికి వెళ్ళినప్పుడు ఎండ కిరణాల ప్రభావంతో చర్మం చాలా వరకు దెబ్బతింటుంది. ఎండ వేడికి చర్మం నల్లబారడం, మొటిమలు, మచ్చలు రావడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. మార్కెట్‌లో దొరికే కెమికల్ ఆధారిత బ్యూటీ ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో పాటు చర్మానికి నష్టం కలిగించే ప్రమాదం కూడా ఉంది. అయితే మన ఇంట్లోనే లభించే సహజ పదార్థాలతో చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. అందులో బీట్‌రూట్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే బీట్‌రూట్, చర్మం ప్రకాశవంతంగా మారడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని హైడ్రేట్ చేసి, మృదువుగా, నిగారింపుగా ఉంచుతాయి. ఇప్పుడు ఇంట్లోనే తక్కువ సమయంతో తయారు చేసుకునే బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌లను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.. “అమృతాన్ని తలపించే దూద్ దులారి..ఈజీగా ఇలా చేసుకోండి” 1. బీట్‌రూట్–రోజ్‌వాటర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ ముక్కలను మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయండి. వడకట్టి తీసిన రసంలో రెండు టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్, ఒక టీ స్పూన్ నిమ్మరసం కలపండి. “%ాఅఅఎశీశీ%: హిందూమతంలో సింధూరం ప్రాముఖ్యత ఏంటీ? సింధూరం వెనుక దాగి ఉన్న రహస్యాలు ఇవే” కాటన్ బాల్ ఉపయోగించి ముఖానికి అప్లై చేసి, 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయండి. ప్రయోజనాలు: చర్మంపై మురికి తొలగిపోతుంది. “నేటి అదృష్ట రాశులు ఇవే.. సింహం,ధనస్సు సహా ఈ 5 రాశుల వాళ్లు డబ్బుతో నిండిపోతారు” నిమ్మరసం వల్ల మచ్చలు తగ్గుతాయి. రోజ్ వాటర్ చర్మాన్ని కూల్ చేసి, తేమను అందిస్తుంది. 2. బీట్‌రూట్–అలోవెరా జెల్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ రసం తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్లు అలోవెరా జెల్ కలపండి. మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 10–12 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగాలి. %ూశీషవతీవస దీఎ ఎఎవతీఖుమ్ఖుస ఝఅఅ%:హైదరాబాద్ లో ఉదయం దంచికొట్టిన వానఎ%ాఅవఅఅఎఖు ఎవశ్రీబస్త్రబ% ప్రయోజనాలు: అలోవెరా జెల్ చర్మానికి తేమను అందించి, చల్లదనాన్ని కలిగిస్తుంది. బీట్‌రూట్ రక్త ప్రసరణను మెరుగుపరచి, సహజమైన వెలుగును చర్మానికి అందిస్తుంది. 3. బీట్‌రూట్–బాదం పౌడర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: రెండు టేబుల్ స్పూన్లు బీట్‌రూట్ రసం, ఒక టేబుల్ స్పూన్ బాదం పౌడర్, ఒక టేబుల్ స్పూన్ పచ్చిపాలు కలిపి పేస్ట్ చేసుకోండి. ముఖానికి మసాజ్ చేస్తూ అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగండి. ప్రయోజనాలు: బాదం పౌడర్ చర్మ మలినాలను తొలగిస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. బీట్‌రూట్ చర్మానికి పోషణను అందించి, ప్రకాశాన్ని పెంచుతుంది. ఎందుకంటే బీట్‌రూట్ మరకలు తొలగించడం కష్టం కావొచ్చు. మొత్తంగా, బీట్‌రూట్ సహజమైన చర్మ సంరక్షణకు ఒక మంచి పరిష్కారం. రోజువారీ బ్యూటీ రొటీన్‌లో ఈ సహజ మాస్క్‌లను చేర్చుకుంటే, కేవలం రెండు మూడు వారాల్లోనే మీ చర్మం తళతళ మెరుస్తుంది!

## ఈ లక్షణాలుంటే కిడ్నీలలో రాళ్ళు వెనకేసినట్టే... జాగ్రత్త!



మానవ శరీరంలో మూత్రపిండాలు ముఖ్యమైన అవయవం. ఇవి రక్తాన్ని వడపోసి వ్యర్థాలను మన శరీరం నుండి బయటకు పంపిస్తాయి. శరీరంలో వ్యర్థాలను బయటకు పంపటంలో మూత్రపిండాల పాత్ర కీలకమైనది. అటువంటి మూత్రపిండాలను ఆరోగ్యంగా చూసుకోవలసిన అవసరం ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో చాలామంది మూత్రపిండాలలో రాళ్లు వంటి సమస్యలతో బాధపడుతున్నారు. కిడ్నీలలో రాళ్ళు ఉంటె కనిపించే లక్షణాలు మూత్రపిండాలలో రాళ్లు వస్తే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఎవరికైతే ఈ లక్షణాలు కనిపిస్తాయో వారు మూత్రపిండాల విషయంలో అస్సలు అశ్రద్ధ చేయకూడదు. మూత్రపిండాలలో రాళ్లు ఉంటే నడుము నొప్పి వస్తుంది. పక్కటెముకల కింద నొప్పి లేదా పొత్తి కడుపులో నొప్పి వస్తుంది. ఈ నొప్పి చాలా తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి తరచుగా ఒక వైపున మాత్రమే వస్తుంది. ఇలా ఉంటె డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సింది పొత్తికడుపు నొప్పి పొత్తికడుపు నుంచి మన తొడల్లోకి, కాళ్ళలోకి కూడా వస్తుంది. ఈ విధంగా నొప్పి వస్తే అసలు నిర్లక్ష్యం చేయకూడదు. కిడ్నీలో రాళ్లు ఉంటే తరచుగా మూత్రం వస్తున్న ఫీలింగ్ కలుగుతుంది. సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జనకు వెళుతున్నట్లయితే కిడ్నీల విషయంలో వైద్యుడి వద్దకు వెళ్ళవలసిందే. ఈ ఇబ్బందులు ఉంటే కిడ్నీలలో రాళ్ళు ఉన్నట్టే కిడ్నీలలో రాళ్లు ఉంటే మూత్ర విసర్జన సమయంలో కూడా నొప్పిగా ఉంటుంది. ఒక్కోసారి మంట అనుభూతి కూడా కలుగుతుంది. సరిగ్గా మూత్ర విసర్జన కాదు. తక్కువ మూత్రవిసర్జన చేసే పరిస్థితి ఉంటుంది. నిర్లక్ష్యం చేయొద్దు. కిడ్నీలో రాళ్లు మూత్రనాళాల ద్వారా బయటకు వెళు తున్నప్పుడు మూత్రంలో రక్తం కనిపించే అవకాశం ఉంటుంది. కిడ్నీలో రాళ్లతో కలిగే నొప్పి కారణంగా అసౌకర్యం కలుగుతుంది. కడుపులో వికారంగా, వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రం ఇక కిడ్నీలో రాళ్లు పట్టించుకోకపోతే అవి ఇన్ఫెక్షన్ కు దారి తీసే అవకాశం ఉంది. చలి జ్వరం వచ్చే పరిస్థితులు కూడా లేకపోలేదు ఇక కిడ్నీలో రాళ్లతో సంబంధం ఉన్న ఇన్ఫెక్షన్ తో మూత్రం చెడు వాసన వస్తుంది. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. నిర్లక్ష్యం చేస్తే సమస్య తీవ్రంగా మారే ప్రమాదం ఉంటుంది.

## కార్బైడ్ తో పండిన మామిడిపండును గుర్తించటం ఎలా?

వేసవికాలం వచ్చిందంటే ప్రతి ఒక్కరి మామిడి పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే మామిడి పండ్లను తినేవాళ్లు ఆ మామిడి పండ్లు సహజసిద్ధంగా పండినవా లేక కృత్రిమ రసాయన కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి. కార్బైట్ తో పండించిన మామిడి పండ్లు ఏమాత్రం ఆరోగ్యానికి మంచిది కాదు. రసాయనాలతో పండించిన మామిడి పండ్లు మన ఆరోగ్యం పైన ప్రభావాన్ని చూపిస్తాయి. కార్బైడ్‌తో పండిన మామిడి పండ్లు డేంజర్ క్యాన్సర్ కారకాలుగా కూడా మారే ప్రమాదం ఉంటుంది. కనుక కార్బైడ్ తో పండించిన మామిడి పండ్లను తినకూడదు. ఇక బయట మామిడి పండ్లు కొనేవాళ్లు ఆ మామిడి పండ్లు కార్బైడ్ తో పండించినవా లేక సహజంగా పండినవా అనేది తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకుంటే మామిడిపండు ఏవిధంగా పండిందో అర్థం చేసుకోవచ్చు. కార్బైడ్ మామిడికి, సహజంగా పండిన మామిడికి తేడా ఇదే




కార్బైడ్ తో పండించిన మామిడిపండ్లు, పండు మొత్తం ఒకే రంగులో, అక్కడక్కడ ఆకుపచ్చని, నల్లని మచ్చలతో ఉంటుంది. అదే సహజసిద్ధంగా పండిన పండు కాస్త ఎరుపు, పసుపు రంగు కలిసిన మిక్స్ కలర్లో కనిపిస్తుంది. సహజంగా పండిన మామిడిపండ్లను నొక్కితే చాలా సాఫ్ట్ గా, పండిన వాసనతో కమ్మగా అనిపిస్తుంది. అదే కార్బైడ్ తో పండిన మామిడిపండు అంత సాఫ్ట్ గా ఉండదు. వాసన కూడా పండు వాసన రాదు.

కార్బైడ్ తో పండిన పండును ఇలా గుర్తించొచ్చు కార్బైడ్ ఉపయోగించి పండించిన మామిడి పండ్లను నీళ్లలో వేస్తే అవి నీటిలో తేలుతాయి. అదే సహజసిద్ధంగా పండిన పండ్లు అయితే నీళ్లలో మునుగుతాయి. సహజమైన మామిడి పండు కుండే మృదుత్వం, కార్బైడ్ తో పండించిన పండుకు అస్సలు ఉండదు. కార్బైడ్ తో పండించిన మామిడిపండు లోపల పండదు. లోపల తెల్లగానే కనిపిస్తూ పులుపుదనం వస్తుంది. కానీ నాచురల్‌గా పండిన మామిడిపండు లోపల ఎర్రగా కనిపిస్తుంది. సహజంగా పండిన పండు ఇలా ఉంటుంది నేచురల్ పండు తినడానికి కూడా తియ్యగా ఉంటుంది. సహజంగా పండిన మామిడి పండులో రసం ఎక్కువగా వస్తుంది. తినడానికి చాలా స్వీట్ గా ఉంటుంది. కార్బైడ్ తో పండిన మామిడి పండ్లు పెద్దగా రసం రాదు. అలాగే అంత స్వీట్ గా కూడా ఉండదు. పండు రంగును, పండు స్వభావాన్ని చూసే కార్బైడ్ తో పండిందా? లేక న్యాచురల్ గా పండిందా అనేది తెలుసుకోవచ్చు. కనుక మామిడి పండ్లు తినేవారు ఈ విషయాలను గుర్తు పెట్టుకొని నాచురల్ పండ్లని ఎంపిక చేసుకొని తినండి.

# మార్కెట్

## మరిన్ని వడ్డీరేట్ల కోతలు.. ఆరేండ్ల కనిష్ఠానికి రిటైల్ ద్రవ్యోల్బణం



**ఏప్రిల్‌లో 3.16 శాతానికి తగ్గిన ధరల సూచీ**

**వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షల్లో రెపో కోతలకు అవకాశం**

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను మరింతగా తగ్గించేందుకున్న అవకాశాలు మెరుగయ్యాయి. గత నెలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం దాదాపు ఆరేండ్ల కనిష్ఠానికి తగ్గింది. ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.16 శాతంగా నమోదైనట్టు మంగళవారం విడుదలైన జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) డాటా చెప్తున్నది. 2019 జూలైలో 3.15 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లోకి ధరల సూచీ ఇప్పుడే శాంతించింది. దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు ఇంకా దిగొస్తుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన ద్రవ్యసమీక్షల్లో రెపోరేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున మొత్తం అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. ఫలితంగా 6 శాతానికి దిగొచ్చింది. ఆర్బీఐ అనుకున్నట్టుగానే.. ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం ఓవరాల్‌గా 4 శాతంగా ఉండొచ్చని ఆర్బీఐ అంచనా వేసింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్–జూన్)లో 3.6 శాతంగా, రెండో త్రైమాసికం (జూలై–సెప్టెంబర్)లో 3.9 శాతంగా, మూడో త్రైమాసికం (అక్టోబర్–డిసెంబర్)లో 3.8 శాతంగా, నాల్గో త్రైమాసికం (జనవరి–మార్చి)లో 4.4 శాతంగా నమోదు కావచ్చన్నది. ఈ ద్రవ్యోల్బణం ఆధారంగానే ఆర్బీఐ విధానాన్ని ప్రకటిస్తుందన్నది తెలిసిందే. ఈ నేపథ్యంలో నెలవారీ గణాంకాలు అంచనాలకు తగ్గట్టుగానే వస్తుండటంతో వడ్డీరేట్లు ఇంకా తగ్గుతాయన్న అభిప్రాయాలు క్రమేణా పెరుగుతున్నాయి.

## డౌన్ ట్రెండ్‌లో బంగారం..
## క్రమేణా తగ్గుముఖం పడుతున్న గోల్డ్ ధరలు



**రెండు రోజుల్లో రూ.2,450 పతనం**

**హైదరాబాద్‌లో స్వచ్ఛమైన పుత్తడి తులం రూ.93,930**

రూ.86,100 పలుకుతున్న 22 క్యారెట్ పసిడి విలువ

గోల్డ్ మార్కెట్ రివర్స్ గేర్ తీసుకున్నది.

మొన్నటిదాకా ఫుల్ స్వింగ్‌లో ఉన్న బంగారం ధరలు ఇప్పుడు డౌన్ ట్రెండ్‌లోకి జారుకున్నాయి. రెండు రోజుల్లో తులం విలువ రూ.2,450 పతనమైంది మరి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ రేటు 10 గ్రాములు రూ.93,930 పలుకుతున్నది.

న్యూఢిల్లీ : దేశీయ మార్కెట్‌లో బంగారానికి గిరాకీ సన్నగిల్లిందా? అంటే.. అవునన్నట్టుగానే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతకొద్దిరోజులుగా పసిడి ధరలు తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతుండటమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలోనే దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజుల్లోనే పుత్తడి రేటు దాదాపు రెండున్నర వేల రూపాయలు పడిపోయింది. గురువారం 24 క్యారెట్ తులం విలువ రూ.1,800 దిగజారి రూ.95,050కి పరిమితమైంది. బుధవారం కూడా రూ.650 క్షీణించగా, సోమవారమైతే ఏకంగా రూ.3,400 పతనం కావడం గమనార్హం.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ బంగారం ధరలు దిగొస్తున్నాయి. గురువారం 24 క్యారెట్ తులం రేటు రూ.2,130 తగ్గి రూ.93,930గా నమోదైంది. 22 క్యారెట్ 10 గ్రాముల విలువ రూ.1,950 పడిపోయి రూ.86,100గా ఉన్నది. అయితే ధరల్లో స్థిరత్వం లోపించడం.. కొనుగోలుదారులను వేచిచూసే ధోరణిలోకి నెడుతున్నదని జ్యుయెల్లర్స్ వాపోతున్నారు. మార్కెట్‌లో ఈ ఒడిదొడుకులు తగ్గితే వ్యాపారం తిరిగి పుంజుకోవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. గత నెల ఏప్రిల్ 22న దేశీయంగా పసిడి ధర ఆల్‌టైమ్ హైని తాకుతూ తులం 24 క్యారెట్ రూ.1,01,600 పలికిన సంగతి విదితమే.

వెండి ధరలు కూడా..

బంగారంతోపాటు వెండి ధరలూ దిగొస్తున్నాయి. వరుసగా నాల్గోరోజూ రేట్లు పడిపోగా.. గురువారం మరో రూ.1,000 తగ్గి కిలో వెండి విలువ రూ.97,000కు పరిమితమైంది. బుధవారం రూ.1,450 పతనమవగా, మొత్తంగా ఈ నాలుగు రోజుల్లో రూ.2,900 క్షీణించినైట్టెంది. కాగా, అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పడిపోతున్నాయని, ఆ ప్రభావం దేశీయ మార్కెట్‌పైనా సహజంగానే ఉంటున్నదని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ఇక అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ రేటు 16.81 డాలర్లు దిగి 3,160.71 డాలర్లకు చేరింది. మొత్తానికి ఆయా దేశాల మధ్య భౌగోళిక, రాజకీయ, వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు తగ్గడంతో ఇన్వెస్టర్లు.. తమ పెట్టుబడులను బంగారం నుంచి వెనక్కి తీసుకుంటున్నారని మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. ఇది ధరల క్షీణితకు దారితీస్తున్నట్టు అభివర్ణిస్తున్నారు.

## 5 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు

న్యూఢిల్లీ : గత నెలలో దేశ ఎగుమతులు, దిగుమతుల మధ్య అంతరం 5 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం ఏప్రిల్‌లో ఎగుమతులు 9.03 శాతం పెరిగి 38.49 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 19.12 శాతం ఎగిసి 64.91 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 5 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 26.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ముడి చమురు దిగుమతులు 25.6 శాతం ఎగబాకి 20.7 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. బంగారం దిగుమతులు 3.09 బిలియన్ డాలర్లకు పెరిగాయి.



# ఆంధ్రప్రదేశ్

## హస్తకళా ప్రదర్శనను తిలకించిన పవన్ దంపతులు

### అగ్గిపెట్టెలో పట్టే కళాకృతిని చూసి పవన్ ఆశ్చర్యం

రాజమహేంద్రవరం,ఆగస్ట్15 : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తూర్పు గోదావరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా హస్తకళల పరిరక్షణెలి లక్ష్యంగా ధవళేశ్వరంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్‌వుడ్ బ్యాంకును ఆయన ప్రారంభించారు. అనంతరం తన సతీమణి అన్నా కొణిదెలతో కలిసి ఈ బ్యాంకును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల కళాకృతులను పరిశీలించారు. కళాకృతుల తయారీ, కళపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనను అన్నా కొణిదెల ఆసక్తిగా పరిశీలించి పలు కళాకృతులను కొనుగోలు చేశారు. అగ్గిపెట్టెలో పట్టేలా రూపొందించిన కళారూపాన్ని పవన్ దంపతులు ఆసక్తిగా తిలకించారు. చేతివృత్తి కళాకారులను పవన్ అభినందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు పవన్ వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు. ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు అయిన కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు. వచ్చే ఐదేళ్లకు సరిపడా కలపను త్వరలో అందుబాటులో ఉంచుతామని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## చట్టబద్ధమైన పాలన, పారదర్శక న్యాయమే లక్ష్యం

### ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి చీఫ్ జస్టిస్ లీసా గిల్ పిలుపు**

అమరావతి,ఆగస్టు15 : రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రాంగణంలో భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత ఘణంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు,ఎందరో మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అనుభవిస్తూనే, దేశ పౌరులుగా ప్రాథమిక విధులను అంతే బాధ్యతతో నిర్వర్తించడమే మనం ఆ అమరవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ,సమానత్వం,సామాజిక న్యాయ సూత్రాలను కాపాడటంలో న్యాయవ్యవస్థ అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని జస్టిస్ లీసా స్పష్టం చేశారు.సమాజంలో వెనుకబడిన,నిరుపేద, మరియు బలహీన వర్గాల హక్కులకు భంగం వాటిల్లిన ప్రతి సందర్భంలోను కోర్టులు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సామాన్యుడికి సైతం అత్యంత తక్కువ ఖర్చుతో పారదర్శకంగా వేగవంతమైన న్యాయం అందించడమే తమ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.చట్టబద్ధమైన పాలనను, రాజ్యాంగ విలువలను నిలబెట్టే ఈబృహత్తర ప్రయాణంలో న్యాయమూర్తులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు ఒకరికొకరు సమన్వయంతో అంకిత భావంతో పనిచేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ సూచించారు. ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని మరింత రెట్టింపు చేసేలా మన సేవలు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది 4 లోక్ అదాలత్‌ల ద్వారా ఏకంగా 13,95,017 కేసులను సామరస్యంగా పరిష్కరించామని జస్టిస్ లీసా గిల్ తెలిపారు.కార్యక్రమంలో అదనపు సోలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపీ బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి,ఏపీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభునాథ్ వాసిరెడ్డి తదితరులు ఈసందర్భంగా ప్రసంగించారు.ఈవేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తులు,రిజిస్ట్రార్ జనరల్, పలువురు రిజిస్ట్రార్లు, బార్ కౌన్సిల్ ప్రతినిధులు,బార్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్

**రాజమహేంద్రవరంలో సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకు**

**ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి**

**5,000 హస్తకళాకారుల కుటుంబాలకు తీరనున్న ముడి సరుకు సమస్య**

రాజమహేంద్రవరం, ఆగస్టు 15 : మన సాంస్కృతిక, వారసత్వ సంపద అయిన హస్తకళల పరిరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ధవళేశ్వరం వద్ద అటవీ శాఖ ఏర్పాటు చేసిన సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకును శాసన మండలి సభ్యులు, స్థానిక శాసన సభ్యులు, అటవీశాఖ ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరు ప్రధాన క్లస్టర్ల పరిధిలో ఏర్పాటు చేసిన క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టారు.ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులు రాష్ట్రవ్యాప్తంగా 5,000 హస్తకళాకారుల కుటుంబాలకు ప్రధాన ముడిసరుకు అయిన కలప కొరత సమస్య నుంచి విముక్తి కలిగించనున్నాయి. రాజమహేంద్రవరం సెంట్రల్ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులో ప్రస్తుతం 30 క్యూబిక్ మీటర్ల కలపను కళాకారుల కోసం అందుబాటులో ఉంచారు. వచ్చే ఐదేళ్లకు సరిపడా కలపను త్వరలో అందుబాటులో ఉంచుతామని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, మాధవమాల, శెట్టిగుంట కళాకృతులు, బొబ్బిలి వీణల కళాకారుల కోసం ఆయా ప్రాంతాల్లో వుడ్ బ్యాంకులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సతీమణి అన్నా కొణిదెలతో కలిసి వుడ్ బ్యాంకులో సిద్ధంగా ఉంచిన కలప, క్లస్టర్లవారీగా కళాకారులు తయారు చేసిన కళాకృతులను తిలకించారు. పవన్ చొరవతో ప్రతి బొమ్మపైనా ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, కళాకారుడి వివరాలు, తయారీ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్ద కళాకారులతో ముచ్చటించి, బొమ్మల తయారీ విధానాన్ని, కళాకారుల సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. వుడ్ బ్యాంకులో నిల్వ ఉంచిన కలప దుంగలపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, ఆ దుంగను ఎక్కడి నుంచి సేకరించారు, ఆ చెట్టు వయస్సు, శాస్త్రీయ నామం తదితర వివరాలను అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సతీమణి అన్నా కొణిదలతో కలిసి కళా ప్రదర్శన తిలకించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పలు కళాకృతులు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి శ్రీనివాస్, హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, నీటిపారుదల సంస్థ ఛైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, అటవీ, పర్యావరణ శాఖల ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ జ్యోతి, కన్జర్వేటర్ ఎన్. నాగేశ్వరరావు, ఇతర అటవీ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# స్త్రీశక్తి పథకానికి ఏడాది పూర్తి

**మహిళతో కలసి బస్సులో ప్రయాణించిన బాబు**

**పథకం అమలు తీరుతెన్నులపై మహిళలతో సంభాషణ**

**మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందని వివరణ**



అమరావతి,ఆగస్ట్15 : కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన స్త్రీశక్తి ఉచిత బస్సు పథకానికి నేటితో ఏడాది పూర్తైంది. మహిళల ఆర్థిక సాధికారత కోసం గతేడాది ఆగస్టు 15వ తేదీన 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సందర్భంగా స్త్రీ శక్తికి సంవత్సరం- రెట్టింపైన ఆత్మగౌరవం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. రాజధానిలోని పరేడ్ గ్రౌండ్స్ నుంచి మహిళలతో బస్సులో ప్రయాణం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన మహిళలతో ముఖ్యమంత్రి ముఖాముఖి నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్స్ నుంచి సీడ్ యాక్సిస్ రోడ్ మీదుగా సీఎం క్యాంప్ కార్యాలయం వరకు బస్సులో మహిళలతో కలిసి ముఖ్యమంత్రి ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరు తెన్నుల గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. మహిళల కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. ఓ మహిళా రైతుతో సంభాషించిన ముఖ్యమంత్రి... ప్రభుత్వం ఇచ్చే పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. చేపలు అమ్ముకునే ఓ మహిళతో సీఎం మాట్లాడారు. స్త్రీ శక్తి పథకం ద్వారా తనకు నెలకు రూ. 4 వేలు ఆదా అవుతోందని మత్స్యకార మహిళ తెలిపింది. మత్స్యకార మహిళ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు సీఎం. తనకు చక్కెర వ్యాధి ఉందని... ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే లబ్ధితో మందులు కొనుగోలు చేస్తున్నట్టు సదరు మహిళ వెల్లడించింది. ఆరోగ్య అలవాట్లు మార్చుకుంటే అనారోగ్యం దరిచేరదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటే... సంపాదనను మందుల కొనుగోలు ఖర్చులను ఆదా చేసుకోవచ్చని చెప్పారు. స్త్రీ శక్తి పథకం వల్ల తనకు నెలకు రూ. 1500 ఆదా అవుతోందని నంద్యాల నుంచి వచ్చిన ముస్లిం మహిళ తెలిపింది. స్త్రీ శక్తి పథకం సహా తనకు మొత్తంగా నాలుగు పథకాలు అందుతున్నాయని మహిళ పేర్కొంది. అలాగే విద్యార్థినులకు స్త్రీ శక్తి పథకం చాలా ఉపయోగంగా ఉందని ఓ యువతి వెల్లడించింది. స్త్రీ శక్తి పథకంతో పాటు.. నేతన్న సేవలో పథకం ద్వారా మరింత ఆదాయం వస్తోందని ఉమ్మడి అనంతపురానికి చెందిన చేనేత మహిళ తెలిపింది. ముడి సరుకు తెచ్చేందుకు... నేసిన చీరలను షాపులకు మార్కెటింగ్ చేసేందుకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణిస్తున్నామని మహిళ పేర్కొంది. గతంలో తన భర్త ఒక్కరే బయటకు వెళ్లి వ్యాపారం చేసేవారని... ఇప్పుడు తాను కూడా బయటకు వెళ్లి వ్యాపారాభివృద్ధి కోసం పని చేయగలుగుతున్నామని చేనేత మహిళ చెప్పుకొచ్చింది. పీలోని పేద, మధ్య తరగతి ప్రజలు, కుటుంబాల స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ తరహాలో తాను ముఖాముఖి అవుతున్నానని మహిళలకు సీఎం చంద్రబాబు చెప్పారు. 5 కేటగిరీల బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలు అవుతోందని.. ఎక్స్‌ప్రెస్, అల్ట్రా పల్లె వెలుగు, ప్లలెవెలుగు, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ కేటగిరీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో వివిధ వర్గాల మహిళలు 87 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని వెల్లడించారు. రోజుకు 24 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్నారన్నారు. 9,978 బస్సుల్లో.. 7,631 బస్సుల్లో స్త్రీ శక్తి పథకం అమలవుతోందని తెలిపారు. మొత్తం ంఖాఖిఅలో ఉన్న 76 శాతం బస్సుల్లో పథకం అమలు చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తికి ముందు బస్సు ప్రయాణాల్లో మహిళల వాటా 40 శాతం ఉండగా.. పథకం అమలుతో 62 శాతం మహిళల ప్రయాణాలు పెరిగాయన్నారు. స్త్రీ శక్తి అమలుతో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాబోయే 10 ఏళ్లలో ఏయే లక్ష్యాలను నిర్దేశిరచుకున్నారంటూ సీఎం ప్రశ్నలు వేశారు. కోటి రూపాయల పెట్టుబడితో తన డ్వాక్రా సంఘం నుంచి వ్యాపారం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కడప జిల్లాకు చెందని ముస్లిం మహిళ తెలిపింది. ఏఐ రంగంలో నైపుణ్యం సాధించడం ద్వారా తాను ఎంచుకున్న సాఫ్ట్‌వేర్ రంగంలో టాప్ పొజిషన్‌లోకి వెళ్లాలని విశాఖకు చెందిన ఓ ఉద్యోగిని వివరించింది. స్త్రీ శక్తి ద్వారా సుమారు రూ.3 వేలు ఆదా చేసుకోగలుగు తున్నామని యువతి తెలిపింది. ప్రభుత్వం అందిస్తోన్న పథకాలతో మహిళలే ఎక్కువగా సంపాదిస్తు న్నారని.. తాము కూడా మరికొందరికి ఉపాధి చూపగలుగుతున్నామని పలువురు మహిళలు చెప్పుకొచ్చారు. అమరావతి నిర్మాణాలను చూడాలని ఉందని మహిళలు కోరగా.. రాజధానిలో మహిళల పర్యటనకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో అందరి ఆదాయం పెరగాలి.. అందరి ఆరోగ్యం బాగుండాలి. అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారు... దీన్ని నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం. బాగా వెనుకబడిన కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం. వారిని ఆదుకునేలా... వారిలో చైతన్యం కలిగించేలా చేస్తున్నాం. అందరూ చదువుకుంటే మెరుగైన ఆలోచనలు వస్తాయి.. మంచి ఆలోచనలు వస్తే అభివృద్ధి అవుతారు. ఆ దిశగా మేం కృషి చేస్తున్నాం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఎంత మంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నాం' అని చెప్పారు. పీ4 పథకం ద్వారా కూడా పేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా మార్గదర్శులను ముందుకు తెస్తున్నామని సీఎం అన్నారు. డ్వాక్రా సంఘాలను తెచ్చానని.. ప్రోత్సహించానని తెలిపారు. రూ. 25 వేల కోట్లు డ్వాక్రా సంఘాల ద్వారా పొదుపు సొమ్ము బ్యాంకుల్లో ఉందని చెప్పారు. తీసుకున్న బ్యాంక్ రుణాలను తిరిగి చెల్లింపులు జరుపుతున్నారని తెలిపారు. కొన్ని పెద్ద కంపెనీలు కూడా రుణాలను ఎగవేస్తున్నాయని, డ్వాక్రా మహిళలు మాత్రం తీసుకున్న రుణాలను ఠంచనుగా చెల్లింపులు జరిపారని వెల్లడించారు. రౌడీయిజం, ఫ్యాక్షనిజాన్ని కంట్రోల్ చేశామన్నారు. ఇప్పుడు గంజాయి, బ్లేడ్ బ్యాచులను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గంజాయి నిర్మూలనకు, అవగాహన పెంచేందుకు మహిళలు చొరవ తీసుకోవాలన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని మహిళలు ఓ కంట కనిపెడుతూ ఉండాలని తెలిపారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని సమాజంలో అశాంతిని రేకెత్తించే వారిని దూరం పెట్టే చైతన్యం ప్రతి ఒక్కరిలోనూ రావాలన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని భావిస్తుంటే... శాంతి భద్రతలకు విఘాతం కలిగించి మహిళలను కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

## చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు

**కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ**

**ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం**

**అన్నిరంగాల్లో ఎపిని ముందువరసలో నిలబెట్టే ప్రయత్నం**

**విజయవాడలో జెండా ఆవిష్కరణలో మంత్రి లోకేశ్**



విజయవాడ : ఆగస్టు 15 ఓ తేదీ మాత్రమే కాదని.. చరిత్రను గుర్తుచేసుకొనే.. భవిష్యత్తును నిర్మించుకునే రోజు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మైదానంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ కులం, మతం లేని ఏకైక జాతీయ పండుగ జెండా పండుగ అనిఅన్నారు. ఎన్టీఆర్ జిల్లా తరఫున నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇక్కడ వాతావరణం చూశాక స్కూల్ రోజులు గుర్తుకు వచ్చాయని తెలిపారు. జెండాలు కట్టి, పోటీల్లో పాల్గొని జెండా పండుగ రోజు బహుమతులు అందుకునే వాళ్లమని చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకున్నారు. ప్రతి ఇంటి పైనా జాతీయ జెండా ఎగురవేయాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని తెలిపారు. విద్యా రంగంలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొస్తోందన్నారు. పాఠ్యపుస్తకాలపై సీఎం ఫొటో, తన ఫొటో లేదని, ర్యాంకులు సాధించిన విద్యార్థుల ఫొటోలను వేశామన్నారు. విద్యను ఉపాధి రంగానికి అనుసంధానం చేస్తున్నాం. రాజధాని అమరావతికి కేంద్రం చట్టబద్ధత కల్పించింది. పోలవరం నిర్మాణం, విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, రైల్వే జోన్ సాధించాం. అభివృద్ధి, సంక్షేమం మన ప్రభుత్వానికి జోడెద్దులు. పెద్ద పెద్ద పరిశ్రమలు వచ్చి రాష్ట్రానికి చిరునామాగా మారాయి. ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ఇంకా ఎన్నేళ్లు ఉద్యోగాలు, ఉపాధి కోసం పక్క రాష్ట్రాల వైపు చూస్తాం? అన్నిరంగాల్లో ఏపీని ముందువరుసలో ఉంచేందుకు కృషి చేస్తున్నాం. కులం, మతం, ప్రాంతాలకతీతంగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేయాలని ప్రమాణం చేద్దాం. కసితో, పట్టుదలతో పనిచేద్దాం. పక్క రాష్ట్రాలు మనవైపు చూసేలా అభివృద్ధి చేద్దామని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు. అహింసా మార్గం ద్వారా స్వాతంత్య్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని మంత్రి కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి ఎందరో స్వాతంత్య్రం కోసం పోరాడారన్నారు. మువ్వన్నెల జెండా మన ఆత్మ విశ్వాసంగా పేర్కొన్నారు. పింగళి వెంకయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు అందరికీ స్ఫూర్తి అని చెప్పుకొచ్చారు. అన్న ఎన్టీఆర్ నడయాడిన జిల్లాలో జాతీయ పతాకం ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. 'మహిళలను గౌరవించండి.. భరోసా కలిగించండి' అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టామని.. అనేక ఖాళీలను భర్తీ చేసేలా ముందుకు సాగుతున్నామని లోకేశ్ వెల్లడించారు. ప్రధాని మోదీ అండగా ఉంటూ అన్ని విధాలా సహకారం అందిస్తున్నారన్నారు. అమరావతిని శాశ్వత రాజధానిగా ప్రకటించారని తెలిపారు. పోలవరం పూర్తి చేస్తున్నామని.. విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కాపాడామని చెప్పుకొచ్చారు. పొట్టి శ్రీరాములు త్యాగాల ఫలితంగా నాడు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని.. హైదరాబాద్‌ను అందరం కలిసి అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. 2014 లో రాష్ట్ర విభజన అశాస్త్రీయంగా చేసి మెడపట్టి గెంటేశారని.. ఆరోజు ఎక్కడ ఉండాలో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. సీఎం చంద్రబాబు ఒక్కరే మనకి ఆశా కిరణమని అన్నారు. 2014-2019 మధ్య ఏపీ అభివృద్ధి కోసం చంద్రబాబు ఎంతో తపనపడ్డారని మంత్రి తెలిపారు. 2019 తరువాత వచ్చిన ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని విమర్శించారు. 2024 తరువాత సీఎంగా చంద్రబాబు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఏడు పదులు దాటినా కుర్రాడిలా పరుగులు పెడుతున్నారని అన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చామని, పోలీసు శాఖలో ఖాళీలు భర్తీ చేశామన్నారు. గూగుల్ తెచ్చిన సమయంలో ఎంతో ఆనందం కలిగిందని అన్నారు. చంద్రబాబు అభినందిస్తారనుకుంటే.. లక్ష్యాన్ని నిర్దేశిరచారని తెలిపారు. ఏపీలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ భక్తితో పాటు రాష్ట్ర భక్తి కూడా ఉండాలన్నారు. నేడు భారతదేశం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతోందని.. ఏపీ కూడా అదే స్థాయిలో అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లడం కాదని.. అమరావతి, విశాఖపట్నం, కర్నూలులో ఉద్యోగాలు చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కసితో పని చేసి 2047 నాటికి వికసిత ఏపీని సాధించాలన్నారు. స్వర్ణాంధ్రకు తగ్గట్టుగా ఎన్టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. పక్క రాష్ట్రం వాళ్లు అసూయపడేలా ఏపీ అభివృద్ధి చెందాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

## వికాసం నుంచి వైభవం పైపు ఏపీ

**స్వర్ణాంధ్ర ఐదున్నర కోట్ల ఆంధ్రుల సంకల్పం**

**అమరావతిలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

**మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించిన సీఎం**

అమరావతి, ఆగస్టు 15 : ఆంధ్రప్రదేశ్‌ను వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని.. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 2047 స్వర్ణాంధ్ర సాధన సంకల్పం 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని అమరావతి రాజధానిలో ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి జాతీయత, దేశభక్తితో కూడిన స్ఫూర్తి దాయకమైన ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. మనకు స్వాతంత్ర్యం అంత తేలికగా ఒక్కరోజులో ఒక్కరి పోరాటంతో రాలేదు. దశాబ్దాల పోరాటం ఎందరో మహనీయుల బలిదానం, మరెందరో అమరవీరుల ప్రాణత్యాగం మనకు స్వాతంత్ర్యాన్ని అందించాయి. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు చూసిన స్వప్నాన్ని సాకారం చేద్దాం. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నెంబర్ 1 చేద్దామన్న లక్ష్యంతో పనిచేద్దాం. హక్కుల్ని, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయాలన్న ఆలోచనతో పనిచేద్దాం. అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలి. ఈ దేశానికి మనం ఏం ఇవ్వగలం అని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. మనం ఏ పనిచేసినా దేశ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని, సమాజహితం కోసం పనిచేయాలి. విద్యార్థి ఆవిష్కరణలతో రైతులు ప్రకృతి సాగుతో, ఉద్యోగి అంకిత భావనతో, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్ లక్ష్యం, మనం రూపొందించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఏపీ దేశానికి బలమైన రాష్ట్రంగా ఎదగాలి. అంతా కలిసి ఐక్యంగా స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధిద్దాం. దీనికి దృఢమైన సంకల్పం చేద్దాం". అని ముఖ్యమంత్రి అన్నారు పారిశ్రామికవేత్తల్లో నమ్మకం పెంచేందుకు 28 కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. వీటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. దీంతో 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఒక ఏడాదిలో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రావడం మనపై నమ్మకాన్ని పెంచింది. రెండేళ్లలో ఎఫ్‌డిఐ ఆరున్నర రెట్లు పెరిగింది. గూగుల్ ఏఐ డాటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జెఎస్ డబ్ల్యు స్టీల్, దాల్మియా సిమెంట్, ఎఎం గ్రీన్ అమోనియా, హీరో, రాయల్ ఎన్ ఫీల్డ్, స్వర్ణగిరి గోల్డ్ మైన్ వంటి అనేక ప్రాజెక్టులు వచ్చాయి..95 వేల కోట్ల విలువైన బిపిసిఎల్ వంటి భారీ ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజెనెస్‌తో 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చాం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ ప్రభుత్వ లక్ష్యం. దీని కోసం అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 138 పార్కులకు శ్రీకారం చుట్టాం. సమాజంలో ప్రతీ వర్గానికి న్యాయం జరిగేలా చూస్తున్నాం.




# సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీస్ సాధిస్తుందో చూడాలి.




# తెలుగులో కన్నా మళయాలమే బెటర్

## సంయుక్త మీనన్

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ష్న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేక పోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.




# రవితేజ వారసుడు మాధవ్ హీరోగా.. మిస్టర్ ఇడియట్

మాస్ మహారాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. ÷ాధవ్ రవితేజ లా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.



# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ

జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ. 2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపిస్తాయి.




Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com